# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం 14 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 131, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### 19న శ్రీవారి ఆర్జిత సేవా
## టిక్కెట్లు విడుదల



**తిరుమల ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఈనెల 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్ లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగస్టు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని టీటీడీ అధికారులు సూచించారు. ఈ టికెట్లు పొందిన వారు ఈనెల 21 నుంచి -వివరాలు2లో

### తెలంగాణ
## ఉద్యోగుల రిలీవ్

**అమరావతి ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో కేటాయించిన 122 మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రిలీవ్ అయ్యే వారు తమ కేడర్ చివరి ర్యాంక్‌లోనే విధుల్లో చేరతారని వెల్లడించింది.

### ఇరిగేషన్‌ను...
# ఆగం చేసిన బీఆర్ఎస్


*పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇవ్వలేదు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు*

## లక్షా 81 వేల కోట్లు ఖర్చుతో నామమాత్రంగా సాగునీరు అందించారు

- నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం
- కమీషన్ల కోసమే బీఆర్ఎస్ రీ డిజైన్ చేసింది
- ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు పంపుల ప్రారంభం
- ప్రాజెక్టుల పేర్లు మార్చి ఖర్చు నాలుగింతలు చేశారు
- కాంగ్రెస్ హయాంలో నీటిపారుదల శాఖకు అత్యంత ప్రాధాన్యత
- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి విపక్షాలు సహకరించాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కవిరీషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ -వివరాలు2లో



### ఏపీలో పనిచేసే వయసున్న ప్రజలు
# 3.54 కోట్లు

### నైపుణ్య గణన అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలి**

**భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిలబస్ రూపొందించాలి**

**అమరావతి ఆగస్టు 13 (నిఘా న్యూస్):** విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలని, ఉత్తమ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చు చేస్తోందని క్షేత్ర స్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యాశాఖ, నైపుణ్య గణన అంశాలపై ముఖ్యమంత్రి సచివాలయంలో సవిరీక్ష నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సిలబస్‌లో మార్పులు చేయాలని సూచించారు. ఇందుకోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వచ్చే 10-20 ఏళ్లకు ఎలాంటి పాఠ్యాంశాలు అవసరమన్న అంశాన్ని గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అన్నారు. ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదని, ఈ విషయంలో కఠినంగా ఉండాలని -వివరాలు2లో

### వేణు స్వామికి...
## మహిళా కమిషన్ నోటీసులు

**శోభిత, నాగచైతన్యపై విడాకుల కామెంట్స్**

హైదరాబాద్ ఆగస్ట్13 (నిఘా న్యూస్) ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ మహిళా కమిషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని -వివరాలు2లో




### ముస్లిమేతరులకు...
## వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం

**వక్ఫ్ సవరణ బిల్లు-2024పై అధ్యయనానికి జేపీసీ**

**వక్ఫ్ జేపీసీకి చైర్మన్‌గా జగదంబికా పాల్.. స్పీకర్ ఓం బిర్లా ప్రకటన**

న్యూఢిల్లీ ఆగస్ట్ 13(నిఘా న్యూస్) పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024 పై అధ్యయనానికి సంయుక్త -వివరాలు2లో



### విశాఖలో పోటీకి
## టీడీపీ దూరం

**స్వతంత్ర అభ్యర్థితో, బొత్స పోటీ**

**కూటమి నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్**

**బాబు నిర్ణయాన్ని స్వాగతించిన జనసేన, బీజేపీ**




2

# అదానీ-సెబీ బంధంలో మోడీ ప్రమేయం




**దేశంలోనే అతిపెద్ద కుంభకోణం**

**హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు**

**సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన**

**జాతీయ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం**

**న్యూఢిల్లీ ఆగస్టు 13 (నిఘా న్యూస్):** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారం జరిగిన విడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడిరచారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి -వివరాలు2లో



### అసైన్డ్ భూముల...
### ఫ్రీ హోల్డ్ పేరుతో
## అక్రమాలు

**రిజిస్ట్రేషన్లపై మూడు నెలల నిషేధం**

**గతంలో అక్రమంగా భూములను కొట్టేసిన వైసీపీ నేతలు**


**రెవిన్యూ మంత్రి సత్యప్రసాద్ వెల్లడి**

**అమరావతి ఆగస్టు 13(నిఘా న్యూస్):** ఒరిజనల్ అసైనీలకు లబ్ధి చేకూర్చేందుకే ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లను మూడు నెలల పాటు నిలిపివేసినట్లు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం విరీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు -వివరాలు2లో

### ఎనిమిది లక్షల లంచం భోంచేసిన
## జాయింట్ కలెక్టర్

**ఏసీబీ వలలో రంగారెడ్డి జాయింట్ కలెక్టర్ లంచం తీసుకుంటుండగా పట్టివేత**

2



### ఏడు కోట్ల భూ కుంభకోణంలో
## జోగి రాజీవ్ అరెస్ట్

2

**అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదుతో కదిలిని ఏసీబీ**



### రీజినల్ రింగ్ రోడ్డు...
## భూ సేకరణపై సీఎస్ సమీక్ష

2

**సెప్టెంబర్ రెండవ వారంలోగా భూ సేకరణ పూర్తి చేయాలి**

## హత్యాచార ఘటనపై వైద్యుల ఆందోళన

**డాక్టర్ల సమ్మెతో వైద్య సేవల్లో అంతరాయం**

న్యూఢిల్లీ ఆగస్ట్ 13 (నిఘా న్యూస్): పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ -వివరాలు2లో



# విశాఖలో పోటీకి టీడీపీ దూరం

**అమరావతి ఆగస్ట్ 13 (నిఘా న్యూస్):** విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి దూరంగా ఉండనుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో పోటీకి దూరంగా కూటమి నేతలు ఉండనున్నారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్‌లో తన అభిప్రాయాన్ని కూటమి నేతలకు చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు అత్యంత హుందాగా వ్యవహరించారని కూటమి నేతలు కొనియాడారు. అధికారంలో ఉండి గెలిచే అవకాశం ఉన్నా రాజనీతిజ్ఞుడిలా చంద్రబాబు వ్యవహరించారని నేతలు ప్రశంసలు కురిపించారు. గెలవాలంటే పెద్ద కష్టం కాదు, కానీ హుందా రాజకీయాలు చేద్దామని నేతలతో అన్నారు. చంద్రబాబు నిర్ణయాన్ని కూటమి పక్షనేతలు, జిల్లా నేతలు ఆమోదించారు. నాటి స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ అక్రమాల కారణంగా నాడు ఎన్నికల్లో పోటీకీ దూరంగా టీడీపీ ఉందని చెప్పారు. అధికార మార్పిడి తర్వాత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కూటమి వైపు వచ్చారని వివరించారు. గెలుపు కాదు ప్రజల అభిప్రాయలు, విలువలు ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందున్న లక్ష్యం రాష్ట్ర పునర్నిర్మాణం అన్నివర్గాల అభివృద్ధి అని చంద్రబాబు ఈ సమావేశంలో కూటమి నేతలకు చంద్రబాబు తెలిపారు. మరోవైపు ఉమ్మడి విశాఖ జిల్లా




స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీచేయరాదని టీడీపీ అధినాయకత్వం నిర్ణయించింది. టీడీపీ కూటమి పక్షాల బలం పరిమితంగా ఉండటంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఇందులో ఓటర్లు. వీరిలో 60 శాతానికిపైగా వైసీపీ నుంచి గెలిచిన వారే. పోటీ పెడితే గెలిపిస్తామని కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చినా, అంత ప్రయాస పడి గెలవాల్సిన అవసరం లేదని నాయకత్వం భావించింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోసం అంతమందిని ప్రత్యర్థి పార్టీ నుంచి సవిరీకరించాల్సిన అవసరం లేదని, దాని వల్ల వచ్చే ప్రయోజనం కూడా లేదని అభిప్రాయపడినట్లు సమాచారం. నామినేషన్ల దాఖలుకు మంగళవారం చివరి రోజు. వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ సక్రమమని తేలితే ఆయన ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. స్థానిక సంస్థల కోటాలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సోమవారం ఆయన రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌కు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలం లేదని తెలిసి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని నిలబెడితే దుశ్చర్య అవుతుందని వ్యాఖ్యానించారు. మొత్తం 838 ఓట్లలో వైసీపీకి 530 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి అరకు ఎంపీ తనూజరాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ బొత్స తదితరులు హాజరయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు వచ్చి నాయకులను కలిసి వెళ్లిపోయారు. స్వతంత్ర అభ్యర్థిగా షేక్ సఫీ నామినేషన్ వేశారు.



## ఇరిగేషన్‌ను ఆగం చేసిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నెటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్కెన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కవిరీషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజ్కెన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజ్కెన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని, కవిరీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు.కానీఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్తాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్దపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

## ఏపీలో పనిచేసే వయసున్న ప్రజలు 3.54 కోట్లు

మొదటి పేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మరో వైపు విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణలపై ఆశాఖ మంత్రి నారా లోకేశ్ సీఎంకు వివరించారు. ఒక తరగతికి ఒక టీచర్ అనే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులపై అనవసరపు ఒత్తిడి లేకుండా యాప్‌ల భారాన్ని కూడా తగ్గించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన కార్యక్రమంపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజంటేషన్ ఇచ్చారు. నైపుణ్య గణన కోసం రూపోందించిన విధివిధానాల్ని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.54 కోట్ల మంది పనిచేసే వయస ఉన్న ప్రజలు ఉన్నారని.. వారి నైపుణ్యాలను గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీని కోసం 48 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరమని స్కిల్ సెన్సెస్ కోసం 8 నెలల సమయం పడుతుందని తెలిపారు. కేవలం సర్వే చేసేందుకే 55-70 రోజుల సమయం పట్టే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రాథమిక నైపుణ్యం, వ్యక్తిగతంగా సాధించిన నైపుణ్యాలతో పాటు ఏఏ అంశాల్లో నిపుణత ఉందన్న అంశాలను కూడా గుర్తించాలని సీఎం సూచించారు. ఇంటింటి సర్వే, విరీ సేవా కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్‌ల ద్వారా స్కిల్ సెన్సెస్ నిర్వహించే అవకాశముందని అధికారులు ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా కూడా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## అసైన్డ్ భూముల ఫ్రీ హెూల్డ్ పేరుతో అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

కుట్ర పూరితంగా ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని మండిపడ్డారు. అసైన్డ్ చట్టానికి సవరణ వస్తుందని ముందే తెలుసుకొని వైసీపీ నేతలు ఒరిజనల్ అసైనీల నుంచి అతి తక్కువ ధరలకే భూములను కొనేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు అసైన్డ్ భూములను ఫ్రీ హెూల్డ్ చేశారన్నారు. కొన్ని ప్రభుత్వ భూములను కూడా నిషేధిత జాబితా నుంచి ఫ్రీ హెూల్డ్ చేశారన్నారు. ప్రజా అవసరాలకు ఉంచిన ప్రభుత్వ భూములను ఫ్రీ హెూల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేశారని తెలిపారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా గిఫ్ట్ డీడ్లుగా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల పరిమితి దాటని భూములను కూడా ఫ్రీ హెూల్డ్ చేసినట్లు సమాచారముందన్నారు. ఫ్రీ హెూల్డ్ వ్యవహారంలో జరిగిన తప్పులన్నింటీని సరిచేసేందుకే మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లను నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. ఒరిజనల్ అసైనీలకు వందకు వంద శాతం పూర్తి న్యాయం చేస్తామన్నారు. ఫ్రీ హెూల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

## ఎనిమిది లక్షల లంచం భోంచేసిన జాయింట్ కలెక్టర్

**హైదరాబాద్ ఆగస్ట్13 (నిఘా న్యూస్)** రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌రెడ్డి కూడా పట్టుబడ్డారు. ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితా నుంచి భూమి తొలగింపునకు జాయింట్ కలెక్టర్ రూ.8 లక్షల లంచం డిమాండ్ చేశారు. డబ్బును సీనియర్ అసిస్టెంట్ ద్వారా జేసీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి జేసీ, సీనియర్ అసిస్టెంట్‌ను పట్టుకున్నారు. మరోవైపు నాగోల్‌లోని జేసీ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఇంటిలో రూ.16లక్షల నగదు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకునే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ నుంచి తప్పించుకోలేరని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ అన్నారు. జాయింట్ కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. వీరిని పట్టుకోవడానికి ఏసీబీ బృందం సోమవారం రాత్రి ఎంతో చాకచక్యంగా పని చేసిందని కొనియాడారు.

## అదానీ-సెబీ బంధంలో మోడీ ప్రమేయం

మొదటి పేజీ తరువాయి

సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమేయంపై ఆరోపణలు గుప్పిస్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ చైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.



## రీజినల్ రింగ్ రోడ్డు... భూ సేకరణపై సీఎస్ సమీక్ష

**హైదరాబాద్ ఆగస్ట్ 13(నిఘా న్యూస్)** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సవిరీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సవిరీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండిరగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

## హత్యాచార ఘటనపై వైద్యుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ఘటనను నిరసిస్తూ వైద్యులు ఆందోళన బాట పట్టారు. ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఫోర్డా) ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానల రెసిడెంట్ డాక్టర్లు ఢల్లీ, కోల్‌కతా, రాజస్థాన్, యూపీ సహా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కోరుతున్నారు. వైద్యుల సమ్మెతో దవాఖానల్లో పలు వైద్య సేవలకు అంతరాయం ఏర్పడిరది. ఓపీ సేవలు, అత్యవసరం కాని సర్జరీలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్దీ ఆసుపత్రుల ముందు క్యూలో నిల్చున్నా ఫలితం లేకుండా పోయింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు వైద్యుల సమ్మెతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైద్యుల సమ్మెకు అర్థం ఉందని, మరి మా పరిస్థితి ఏంటని వాపోతున్నారు.

## వేణు స్వామికి మహిళా కమిషన్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ఆదేశించింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ విడిపోతారంటూ చేసిన వ్యాఖ్యలపై నోటీసులు ఇచ్చింది. మరోవైపు వేణుస్వామికి మద్దతుగా ఆయన భార్య వీణా వాణి వీడియో విడుదల చేసింది. విరీడియాపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల నాగచైతన్య, శోభిత ధూళిపాళ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వేణుస్వామి జాతకాలను విశ్లేషణ చేస్తూ చేసిన వీడియో సోషల్ విరీడియాలో తెగ వైరల్ అయ్యింది. 2027లో ఇద్దరు విడిపోతారంటూ వ్యాఖ్యానించారు. గతంలో సమంత, నాగ చైతన్య జంట సైతం విడిపోతారంటూ బయటపెట్టారు. ఆ తర్వాత పలు విషయాలపై జాతకాలు చెప్పినా ఏ ఒక్కటి జరుగలేదు. ఇదిలా ఉండగా వేణుస్వామిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ విరీడియా అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. గతంలో సినిమాల విడుదల, రాజకీయాలు ఇలాంటి వ్యాఖ్యలు చేసి అభాసుపాల్కెనా ఆయనకు బుద్ధి రాలేదని, వ్యక్తిగత విషయాలపై నలుగురిలో మాట్లాడకూడదనే జ్ఞానం లేకుండా వేణుస్వామి వాళ్లు విడిపోతారంటూ వ్యాఖ్యానిస్తున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద వేణుస్వామిని పిలిపించి వివరణ కోరుతామని పేర్కొన్నారు. టెలికాస్ట్ చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌పై చర్యలు తీసుకుంటామని హావిరీ ఇచ్చారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## ముస్లిమేతరులకు... వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం

మొదటి పేజీ తరువాయి

పార్లమెంటరీ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాట్కెంది. తాజాగా ఈ కమిటీకి చైర్మన్‌గా బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వక్ఫ్ ఆస్తులను నియంత్రించే అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు దఖలుపరిచే విధంగా సవరణలు ప్రతిపాదించడం వివాదాస్పదమైంది. అంతేకాకుండా మహిళలతోపాటు, ముస్లిమేతరులకు వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదనపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బిల్లును విపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో వెనక్కి తగ్గిన కేంద్రం బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులకు అవకాశం కల్పించారు. జగదాంబికా పాల్ (కమిటీ చైర్మన్), నిషికాంత్ దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డీకే అరుణ, గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, మౌలానా మొహిబుల్లా నాద్వి, కళ్యాణ్ బెనర్జీ, ఎ రాజా, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్ సావంత్, సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్, అరుణ్ భారతి, అసదుద్దీన్ ఒవైసీ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇక రాజ్యసభ నుంచి బ్రిజ్ లాల్, మేధా విక్రమ్ కులకర్ణి, గులాం అలీ, రాధా మోహన్ దాస్ అగర్వాల్, సయ్యద్ నజీర్ హుస్సేన్, మొహమ్మద్ నదీముల్ హఖ్, విజయసాయి రెడ్డి, మొహమ్మద్ అబ్దుల్లా, సంజయ్ సింగ్ , ధర్మశాల వీరేంద్ర హెగ్డే ఈ కమిటీకి సభ్యులుగా వ్యవహరించనున్నారు.



## 19న శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

మొదటి పేజీ తరువాయి

23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయ న్నారు. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మో త్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను, నవంబరు 9న శ్రీవారి ఆలయంలో నిర్వహిం చనున్న పుష్పయా గం సేవ టికెట్లను ఆగస్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. వర్చువల్ సేవలు , వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఈనెల 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. నవంబరు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా.. శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన నవంబరు నెల ఆన్ లైన్ కోటాను ఆగస్టు 23న ఉదయం 11 గంటలకు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా నవంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుందని వెల్లడిరచారు. నవంబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఈనెల 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామన్నారు. తిరుమల, తిరుపతిలలో నవంబరు నెల గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని తెలిపారు. 7న తిరుమల, తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. భక్తులు వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించారు.

## ఏడు కోట్ల భూ కుంభకోణంలో జోగి రాజీవ్ అరెస్ట్

**అమరావతి ఆగస్ట్ 13(నిఘా న్యూస్)** అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఆయన నిందితుడిగా ఉండడంతో అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ కేసులో కొందరు నిందితులు ఉన్నారు. జోగి రాజీవ్, జోగి సోదరుడు వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి మోహన రంగ దాసు, వెంకట సీతామహాలక్ష్మి, సర్వేయర్ దేదీప్య మండల సర్వేయర్ రమేశ్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, విజయవాడ రూరల్ ఎమ్మార్వో జాహ్నవి, విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావులు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు తెలిపారు. కాగా మిగతా వారిని పోలీసులు త్వరలో విచారించే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ బండారం బహిర్గతమవుతోంది. ఏసీబీ మరిన్ని వివరాలు సేకరిస్తుండడంతో జోగి కుమారుడు మెడకు ఉచ్చు బిగిస్తోంది. కాగా విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురంలో అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో జోగి కుటుంబం అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన అక్రమాలపై ఏడాది క్రితం అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులో కదలిక వచ్చింది. అంబాపురంలో సర్వే నెం. 88లోని 2160 గజాల అగ్రిగోల్డ్ స్థలాన్ని సీఐడీ గతంలోనే అటాచ్ చేసింది. వేరేవారి పేరుపై నకిలీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు జోగి రమేష్ కుట్ర చేసినట్లు రెవెన్యూ నివేదికలో తేటతెల్లమైంది. వేరే వారి దగ్గర నుంచి ఈ స్థలాన్ని జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, జోగి సోదరుడు వెంకటేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మళ్లీ ఈ స్థలాన్ని విజయవాడకు చెందిన వేరే వారికి అమ్మేశారు. ఈ విషయంలో తమ పేరు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి మంత్రి జోగి రమేష్ ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 7 కోట్లు విలువైన స్థలం కబ్జా అయినట్లు అధికారులు లెక్క తేల్చారు. కాగా సీఐడీ తనఖాలో ఉన్న స్థలాన్ని ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా మాజీ మంత్రి జోగి రమేష్ మంగళవారం సాయంత్రం మంగళగిరి డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరు కానున్నారు. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు రావాలని పోలీసుల నోటీసులు ఇచ్చారు. కాగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేష్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. ఇబ్రహీంపట్నంలోని రమేష్ నివాసంలో మంగళవారం తెల్లవారుజామున 15 మంది అధికారుల బృందం రంగంలోకి దిగి సోదాలు చేపట్టింది. రమేష్ ఇంట్లో ఉన్న కీలక డాంక్యుమెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అగ్రిగోల్డ్ భూముల విషయంలో జోగి రమేష్‌పై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. చాలామంది బాధితులు ఆయనపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల దృష్టికి రావడంతో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం.

## మెడిసిన్ విద్యార్థిని ఫీజు చెల్లించిన ఎమ్మెల్యే



**ఏఎస్ రావు నగర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ కి చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60 వేల రూపాయల చెక్కును డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ అందజేసిన కౌన్సిలర్ భర్త



**తూప్రాన్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ. వార్డు పడాలపల్లిలో గత ప్రభుత్వంలో అమలు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కౌన్సిలర్ కౌన్సిలర్ భర్త బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంది వెంకట గౌడ్ సమక్షంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. లంబ నవీన్ 24500, మట్టెల హరీష్ 45వేలు, పిల్లుట్ల నాగయ్య 60వేలు లంబ నర్సింలు, 30వేలు, లంబ అంజమ్మ 48 వేలు లంబ శ్రీధర్ 60 వేలు మన్నె నందు 22500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పడాలపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు లంబ రాజు యాదవ్ బత్తుల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖనిజ సంపద కోసం ఆదివాసీలపై వేధింపులు



**హైదరాబాద్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** భారతదేశంలో ఒరిస్సా ఛత్తీస్గఢ్ బీహార్ పశ్చిమ బెంగాల్ ఝూర?ండ్ ఆంధ్రప్రదేశ్ ఉత్తర తెలంగాణ దక్షిణ తెలంగాణ, దండకారణ్యంలో ఆదివాసుల ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో లక్షల కోట్ల ఖనిజ సంపాదన తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అందుకోసం అక్కడ నివసిస్తున్న ఆదివాసుల ప్రజల పైన అర్బన్ నక్సలైట్ పేరుతో ఆదివాసులను వేధిస్తున్నారని విప్లవ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు కామ్రేడ్ మోటమారి జనార్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల పైన వేలాది పోలీస్ బెటాలియన్ పోలీసులను తీసుకెళ్లి అక్కడ నివసిస్తున్న ఆదివాసుల ప్రజలను వెళ్లగొట్టాలని వాళ్ల ఇళ్లను వ్యవసాయ పంటలను తగలబెడుతూ బూటకపు ఎన్కౌంటర్ తోటి చంపుతున్నారని విప్లవ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు కామ్రేడ్ మోటమారి జనార్ధన్ పేర్కొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### హెూమియోపతి వైద్యాధికారి శశి ప్రభ



**ముస్తాబాద్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో హెూమియోపతి మండల వైద్యాధికారి డాక్టర్ శశిప్రభ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ వృద్ధుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విధానాల ద్వారా సులువైన చికిత్స అందజేయడమే దీని ప్రత్యేకత అని తెలియజేశారు. మధుమేహం, మోకాళ్ల నొప్పులు రక్తపోటు, కడుపులో మంట, కీళ్ల నొప్పులు, దగ్గు, దమ్ము, అజీర్తి, మలబద్దకం వంటి వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో మానసిక విశ్రాంతి, శుభ్రమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం తిరుపతి, ఫార్మసిస్ట్ రాజేష్, ప్రవీణ్, ఎంఎల్ హెచ్, పి రజిత, రమ్య, ఏ ఎన్ ఎంలు శారద, జలేంద్ర, ఆశ వర్కర్లు కవిత, అనిత, గంగవ్వ, సంధ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత



**షాద్ నగర్, ఆగస్టు 13(నిఘా న్యూస్):** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్పోర్ట్స్ పరికరాలను అందచేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి యువ సైన్యం. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెట్ల పావని నరసింహ పిల్లి శేఖర్, యువ నాయకుడు దినేష్ సాగర్, పీఏసీస్ డైరెక్టర్ నందిగామ శ్రీను బిఆర్ఎస్ నాయకులు సుధీర్ గుట్టా రాజు, మధుసుధన్ రెడ్డి, గోపాల్, పాండు, ప్రవీణ్, జీజో, రాజు ఉదయ్, శేఖర్ చాట్ల శివ, సాయి వరుణ్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా

### శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




**శ్రీకాళహస్తి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో మంగళవారం భారతదేశ ప్రధాని నరేంద్రమోది ఆదేశాల మేరకు బిజేపీ రాష్ట్ర కార్యదర్శి, కోలాఆనంద్ నేతృత్వంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికీ ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని, జాతీయ జెండాలను చేతపట్టుకొని, స్థానిక బెరివారి మండపం కూడలి నుంచి ర్యాలీని విద్యార్థులు విద్యార్థినీలతో ఎన్డీఏ శ్రేణులతో కలిసి ర్యాలీని బజార్ వీధి, తెరువీధి, నెహ్రూ రోడ్ నగరి వీధుల గుండా జాతీయ జెండాల ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకులు మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం భారతదేశానికి పెద్దగా ఆదరాభిమానాలు లేవని, ప్రధానిగా నరేంద్రమోది పదవి చేపట్టిన తర్వాత భారతదేశపు ఖ్యాతి దశ దిశల వ్యాప్తి చెందిందని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం యువతని ఉత్తేజపరిచే విధంగా నేడు డబల్ ఇంజన్ సర్కార్ లో ప్రధానమంత్రి మోది ఆశయాల అనుకూలంగా తాము ప్రజాసేవ చేస్తూ యువత ముందుకు పోతుందన్నారు. ఎన్డీఏ నాయకులుగా తాము శ్రీ కాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతామన్నారు, దేశ భక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం మన్నారు. వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగారాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావమే కారణమైందని అన్నారు. అంతటి మహెూన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై ఎగు రవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కంట రమేష్ మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గ వినయ్ నాయకులు గరికపాటి రమేష్ అమర్నాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ డిసి సమీక్ష



**ఉప్పల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లేఅవుట్లు అక్రమ నిర్మాణాలను నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప్పల్ భగాయత్ లో పాత అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంతో పాటు, కొత్తగా అక్రమ నిర్మాణాలు జరగకుండా మూడు విభాగాలుగా విభజించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నిర్మాణదారులకు విద్యుత్ మీటర్లు ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులకు లేఖ రాయాలని సూచించారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించారు. ఉప్పల్ చిల్కానగర్ రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని, అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలన్నారు. రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువు ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న వారికి విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ మీటర్లు పంపిణీ చేయకుండా అధికారులతో చర్చించాలని వాటిని అరికట్టేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఎం ఎన్ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సురేష్, చైన్ మెన్లు సిబ్బంది రాజు, లక్ష్మణ్, శ్రీనివాస్, విజయ్, రవి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలు బారిన పడుతున్న గ్రామస్తులు



**పామర్రు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం పామర్రు నియోజకవర్గం గత కొంత కాలంగా కురిసిన వర్షాలు కారణంగా పామర్రు నియోజవర్గం మొవ్వ మండలం వర్షపు నీరు నిల్వ ఉండటం వలన మండలంలో డెంగ్యూ మలేరియా సంబంధించిన దోమలు విపరీతంగా పెరిగిపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొని వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. మండల నాయకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజలు విష జ్వరాలను బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం దోమల నివారణకు మందులు బ్లీచింగ్ పౌడర్ పల్లెల్లో చల్లే కార్యక్రమాలు కనుచూపుమేరలో కనిపించట్లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు ప్రజా నాయకులు గ్రహించి మండలంలో మెడికల్ క్యాంపులు ఇంటింటికి వైద్యం అందేలా నిర్వహించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేషనల్ యాంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా కృష్ణాజిల్లా అధికారులు దొక్కు వెంకట్ ఓరుగంటి శ్రీను చిగురుపల్లి సుబ్రహ్మణ్యం షేక్ సేన కాకి రాజశేఖర్ కోరారు.

# టీబీ క్యాంప్ విజయవంతం

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**రాజోలి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాజోలి మండల కేంద్రము పరిధిలోని మాన్ దొడ్డి గ్రామంలో మంగళ వారం జరిగిన టిబి క్యాంప్ విజయవంతంగా జరిగిందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశానుసారం, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యంలో టిబి క్యాంప్ ను నిర్వహించడం జరిగిందని చెప్పారు, పచ్చర్ల, మాన్ దొడ్డి నసనూరు, చిన్న ధన్ వాడ, పెద్ద దన్ వాడ గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారి నుంచి గళ్ళను సేకరించి గళ్ళ పరీక్ష కోసం జిల్లా కేంద్రానికి గళ్ళ డబ్బాలను తరలించడం జరిగిందని అన్నారు,52 మంది నుంచి గళ్ళను సేకరించామని ఆయన అన్నారు. గళ్ళ పరీక్ష లో టిబి నిర్ధారణ అయితే వారికి 6 నెలల వరకు ఉచితంగా టిబి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజు, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, టిబి సూపెర్ వైజర్ శ్రీనివాసులు, గురుబసయ్య, హెచ్ ఈ ఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎంలు సుజాత, కిస్తమ్మ, అంగన్ వాడి సూపర్ వైజర్ పుష్పలత, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



### బీజేవైఎం మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి రేవల్లి రాజు

**ఉప్పల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఉప్పల్ లో బిజెవైయం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రేవల్లి రాజు ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ విటీ కమాన్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు బిజెపి నాయకులు, యువకులు వందలాది మంది విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ముందుకు వెళుతుందని అందుకు నిరంతరం శ్రమించే నాయకుడు మనకు ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండడం మన అదృష్టం అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పరెడ్డి, కార్పొరేటర్లు చేతన హరీష్, బండారు శ్రీవాణి, బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, బిజెపి సీనియర్ నాయకులు గౌరిగె కృష్ణ, షామీర్పేట్ ధర్మారెడ్డి, రావుల బాలకృష్ణ గౌడ్, బలవంత చారి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, సందీప్ యాదవ్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్, భరత్ రెడ్డి, తీగ విఠల్, గౌరిగె వేంకటేష్, బిక్కుమల్ల సుధాకర్ గుప్తా, సమ్మయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రామరాజు యాదవ్, నామా శ్రవణ్, ఆకుల రిషికేష్, రావుల అఖిలేష్ గౌడ్, జశ్వంత్ రెడ్డి, గౌరిగే శ్రీకాంత్, ఆడెపు రాము, గుండె పునేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం అందుబాటులో ఉంటాను

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ బస్తీలు కాలనీల నుండి వచ్చిన ప్రజలు కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రజల సమస్యల విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. జగద్గిరిగుట్ట పరిధి, షిరిడి హిల్స్ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థాన కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్టా మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని ఆహ్వానించారు. పలువురు శ్రీశైలం గౌడ్ కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నిడమోలులో విరాళాల సేకరణ




**పామర్రు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో కేరళలో వాయనాడ్ తుఫాన్ బాధితుల సహాయార్థం కౌలు రైతు సంఘం, సిపిఎం, నిడమోలు శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులు వర్తక వ్యాపారస్తుల నుండి విరాళాలు సేకరించడం జరిగింది. మొత్తం 5,200 రూపాయలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు, సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దుల బసవరావు, శాఖ కార్యదర్శి ఉప్పలపు వెంకటాద్రి, పార్టీ సభ్యులు కొనకళ్ల రాంబాబు, జొన్నలగడ్డ వాసు, శ్రీను, సిఐటియు నాయకులు రస కాకి రాజశేఖర్, సి. హెచ్. సుబ్రహ్మణ్యం, వడుగు గంగాధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**హబ్సిగూడ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వెంకట్ రెడ్డి నగర్ లోని ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఫెవికాల్ చాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృక్షారోపణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మామిడి, దానిమ్మ, జామ, అల్లనేరేడు, పనస, పలురకాల పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పండ్ల మొక్కలు నాటిన ఫెవికాల్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెవికాల్ ప్రతినిధులు మారేపు రవిచారి, పోలాస కనకాచారి, కేతుజు రాఘవులు విశ్వనాధుల రామకృష్ణ వడ్ల శ్రీనివాస్, మారోజు శంకర్ తిప్పారం అనిల్ చారి కట్కమోజు సతీష్, నిమ్మాని నరసింహ చారి అజయ్ ఫిరోజ్, వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్ పీసరి శంకర్, ఆవుల సుధాకర్ ఎడమ నవీన్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

### మండల వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి



**ముస్తాబాద్, జూలై 13 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మండల వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల లక్షణాలను వాటి నివారణ చర్యలను వివరించారు. పాఠశాలలోని వంటగది, హాస్టల్ గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే తెలియజేయాలని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీలత ఏఎన్ఎం రేణుక ఆస్పత్రి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ



**కారేపల్లి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి జన్మదినం సందర్భంగా కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారికిపండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, స్వీట్లు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావతు భద్రునాయక్, గూగులోత్ భగవాన్ దాస్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, స్థానిక సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సురేష్ భాగ్యనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య తారాచంద్, సక్రు నాయక్ భూక్య హుస్సేన్ నాయక్ రాజేష్ నాయక్, ధన్జిలాల్, వినాయక్ గణేష్ షత్రియ పులి వీరన్న, యశ్వంత్ బానోతు లక్ష్మణ్ కిషన్ బానోత్ సుమన్ బానోతు భీముడు తదితరులు పాల్గొన్నారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 9వ డివిజన్ లో నాదర్ గుల్ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్ర సేన, ఏఈఈ వినీల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు బాబు, బంగారి అశోక్, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):*


## వీరారెడ్డి నగర్ లో కార్పొరేటర్ పర్యటన



**నాచారం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** నాచారం వీరారెడ్డి నగర్ కాలనీలో చిన్న వర్షాలకు సైతం వీరారెడ్డి నగర్ కాలనీ లో మోకాళ్ళ లోతు వర్షపు నీళ్ళు వచ్చి నిలుస్తున్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం ఇదివరకే వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం సిమెంటు రోడ్డు కూడా వేయడం జరిగింది. అయినా సమస్య పూర్తిగా తీరక పోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ కు విజ్ఞప్తి చేశారు. కాగా మంగళవారం కార్పోరేటర్ కాలనీలో పర్యటించి ఒకటిన్నర అడుగుల వర్షపు నీటి పైప్ లైన్ అదనంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప, అసిస్టెంట్ ఇంచార్జ్ ఇంజనీర్ స్రవంతి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ దాసరి కర్ణ ఏర్పుల నర్సింగరావు రెబల్ రాజు చిన్న రవి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ కథల యందు శ్రద్ధ కలిగి ఉండటమే భక్తి

### పీరుసాహెబ్ పేటలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు




**మిడుతూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** భగవంతుని లీలా విశేషాలు తెలిపే సత్ కథల యందు శ్రద్ధ కలిగి ఉండటమే భక్తియని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, పీరుసాహెబ్ పేట గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజనలు, భగవద్గీత ప్రచారకులు వి.నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో అర్చకులు రవిశర్మ, ధర్మ ప్రచారకులు బి.రామ్మోహన్, గ్రామ పెద్దలు కైప చంద్ర పుల్లారెడ్డి, గోపు హుస్సేన్ రెడ్డి, ఎడమకంటి గోపాల్ రెడ్డి, కుంచ వెంకటేశ్వర రెడ్డి, డి.రామలింగేశ్వర రెడ్డి, ఇ.రాజశేఖర రెడ్డి, బి.వెంకటరామిరెడ్డి, పూజారి రమణయ్య, కె.సుధాకర్ రెడ్డి, కె.రఘురామిరెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకోట వేడుకలకు ధర్మారం యువకుడు



**ధర్మారం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల కు తెలంగాణ రాష్ట్ర యువ ప్రతినిధిగా ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన తొర్తి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఢిల్లీ లోని ఎర్రకోట లో ఆగస్టు 15 న జరిగే 77 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సింది గా యువశక్తి యూత్ సభ్యులు తొర్తి శ్రీనివాస్ కు ఆహ్వానం అందింది.సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషికి నెహ్రూ యువ కేంద్ర,కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడాశాఖ,భారత ప్రభుత్వం ఎంపిక చేసింది.దేశం నలుమూలల నుంచి 68 మంది యువకులను మేర భారత్ వాలంటీర్ గా ఎంపిక చేయడంతో ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ పథకానికి నిధులు కేటాయించాలి



**బాలాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** నిరుపేదలు ఉపయోగించుకొనే సీఎంఆర్ఎఫ్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెల్ గూడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 65 మంది లబ్ధిదారులకు సుమారు 20లక్షల రూపాయల విలువ గల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకాన్ని అర్హులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, బంధువులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ

### జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ



**షాద్ నగర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు వర్గీకరణ విజయోత్సవ ర్యాలీపై రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ఎంఆర్పిఎస్ శ్రేణులు కదిలాయి. మాదిగల చిరకాల స్వప్నమైన 'ఎస్సీ వర్గీకరణ'కు సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక తీర్పు వెలువరిచిన వేళ ఈ విజయానికి కారణమైన మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సందర్భంగా తాము ఘన స్వాగతం పలకినట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి బషీర్‌బాగ్ చౌరస్తా వరకు లక్షలాది మంది మాదిగలతో భారీ ర్యాలీ నిర్వహించినట్లు నరసింహ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో మాదిగలు తరలివచ్చారని పేర్కొనారు. విజయోత్సవర్యాలీ అనంతరం జరిగే సభలో మందకృష్ణ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీలో బాణసంచా టపాసుల మోతలతో మార్మోగిపోయింది. యువత ఆటపాటలతో ముందుకు కదిలారు. ఈ సందర్భంగా నరసింహ మాదిగ మాట్లాడుతూ ఇది చారిత్రాత్మకమైన విజయమని జీవితంలో ఎప్పుడు మర్చిపోలేని ఆనంద క్షణాలను ఆస్వాదిస్తున్నామని అన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు



**శ్రీకాకుళం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ప్రతీ విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను,ప్రశంసా పత్రాలను కోత మహాలక్ష్మి అప్పన్న మెమోరియల్ సర్వీసు ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అందచేస్తుంటారు. అదేవిధంగా ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అప్పిని.కీర్తనకు అలజంగి షణ్ముఖ ప్రియ, రిక్కా డింపుల్ కు నగదు బహుమతితో కోత సన్యాసమ్మ అప్పోజీ స్మారక అవార్డు,ప్రశంసా పత్రాలు అందించారు. అదేవిధంగా బాలికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కింజరాపు.సాత్విక, లమ్మత భువనకృతి ఇచ్ఛాపురంపావనిలకు ఒక్కొక్కరికి మూడు వేలు నగదుతో పాటు లమ్మత నారాయణమ్మ చిన్నయ్య స్మారక అవార్డు, ప్రశంసాపత్రాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంగ్లీష్%ఉ%గ్రూపు సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు పొందిన కకుష్ట.సృజన, పిల్లల శ్యామల, బెవర.గాయత్రికి నగదుతో పాటు కోత అబ్బాయి సావిత్రమ్మ స్మారక అవార్డు, ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. అస్సాం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కోత రవి ఐఐఐటికి ఎంపికయిన నలుగురు విద్యార్థులు కీర్తన, షణ్ముఖ ప్రియ, సాత్విక, భూమికలకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున నగదు బహుమతిని, మొత్తం 50వేల నగదు, జ్ఞాపికలను రిటైర్డ్ వయోజన విద్యాడిప్యూటి డైరెక్టర్ మార్పు అమ్మాజీరావు, సంస్థ అధ్యక్షులు కోత మదు, చినబాబు, ధర్మారావు, వడ్డితాండ్ర, కోటపాడు, దండు గోపాలపురం సర్పంచులు అశోక్, తిరుపతిరావు, సతీష్, అప్పలస్వామి, అప్పలరాజు, ఆరంగి వసంతరావు, పొందల రామకృష్ణ, హన్నురావు, ఎస్ఎంసి అధ్యక్షులు భారతి, బాలరాజు పాఠశాల ప్రదానోపాధ్యాయులు కోతచైతన్య విద్యార్థులకు అందచేశారు.

# యోధుల త్యాగాలను స్మరించుకోవాలి

### సర్పంచ్ సబ్బారపు పద్మావతి



**బిక్కవోలు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించాలని వక్తలు పేర్కొన్నారు. త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి వందేమాతరం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పంపన వీర సత్యనారాయణ సర్పంచ్ సబ్బారపు పద్మావతి సూరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరూ జాతీయ భావంతో త్రివర్ణ పతాకము పట్ల సమైక్యత భావం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ రాబోయే తరానికి మన త్రివర్ణ పతాకం గొప్పతనం తెలియజేయాలని వారు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను వారి త్యాగాలను అనునిత్యం స్మరించుకోవాలని ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి, తాడి జయ కృష్ణారెడ్డి, ప్రసాద్ రావు పనిసి రెడ్డి ఆదినారాయణ శ్రీనివాసుల రెడ్డి సూరిబాబు శ్రీనివాసు తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఏసీబీ

- త్వరలో పూర్తి ఆధారాలతో నివేదిక సమర్పణ
- విలేకరులతో ఏసీబీ డీఎస్పీ రమేష్.



**కారేపల్లి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యం వసతులు, నిర్వహణ, ఇతర అంశాల పై సమగ్ర నివేదికలో భాగంగా ఏర్పాటు చేసిన తనిఖీ బృందం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం కారేపల్లి మండల పరిధిలోని గాంధీ నగరంలో గల బాలుర గురుకుల పాఠశాలలో ఏసీబీ డీఎస్పీ వై రమేష్ నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిపి డిఎస్పి వై రమేష్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జరుగుతున్న ఈ తనిఖీలలో భాగంగా వివిధ విభాగాలకు సంబంధించిన నిపుణులైన అధికారులతో పాటు ఇరవై మంది ఈ తనిఖీలలో పాల్గొన్నామన్నారు. గాంధీనగర్ గురుకుల బాలుర పాఠశాలలో 640 మంది విద్యార్థులకు అవకాశం ఉందని 480 మంది ఈ విద్యా సంవత్సరంలో ఉండగా 149 మంది ఆబ్సెంట్ అయినట్లు గుర్తించారు. మొత్తం 27 మంది సిబ్బందిలో ఇద్దరు సిబ్బంది ఎటువంటి సమాచారం లేకుండా విధులకు రాలేదని పేర్కొన్నారు. ప్రధానంగా వంటగది, భోజనశాల, హాల్, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు గమనించామన్నారు. కనీసం చేపట్టాల్సిన పారిశుద్ధ్య కార్యక్రమాలు లేకపోవడంతో పాఠశాల మొత్తం అపరిశుభ్రం తాండవిస్తుండడం కనిపించిందన్నారు. పాఠశాల తరగతి గదులలో విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, ఫ్యాన్లు సైతం సరిగా లేవని, విద్యుత్తు బోర్డులలో వైర్లు సైతం బయటికి కనిపించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. పాఠశాలలో నీటి సమస్య నెలకొని ఉందని, నీటి కోసం ఏర్పాటు చేసిన మోటారు తక్కువ శక్తి కలిగిందని వాటిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తనిఖీ బృందం గమనించిన అన్ని అంశాలను ఫోటో సాక్ష్యాధారాలతో ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేస్తా మన్నారు. కాగా తనిఖీ బృందం అడిగిన సమాచారం, ఇతర రికార్డులను పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం అధికారులు కిరణ్ కుమార్, విజయ్ కుమార్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు పదను పెట్టాలి



### నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బుడిపిటి నాగార్జున

**ఎటపాక, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బుడిపిటి నాగార్జున అన్నారు. ఎటపాక మండలం గౌరీ దేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పాటల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఉన్నత శిఖరాల అధిరోహణకు విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలన్నారు. సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. 2011వ సంవత్సరం నుంచి నేటి వరకు అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా అగ్ని ప్రమాద బాధితులకు విపత్తు సమయంలో ఇబ్బందులు పడుతున్న వారికి తమ వంతు సాయం అందించినట్లు గుర్తు చేశారు. వృద్ధులు అనాథలు సంస్థ తరుపున చేయూతనిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నాడు గత ఏడాది పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తామని, పాఠశాలకు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం ను సన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, దారా రవి ,కొక్కెరపాటి సాయికిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే



**బాలాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గ్రామానికి చెందిన ఇరువురికి ట్రై సైకిళ్లను జిల్లెలగూడ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు దీప్ లాల్ చౌహాన్, సిద్ధాల అంజయ్య, పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లలితా జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా 16వ వార్డు అభివృద్ధి

### కౌన్సిలర్ ఉమా ముదిరాజ్



**మేడ్చల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుని చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, కౌన్సిలర్స్ ఉమా, స్వామి యాదవ్ కమిషనర్ నాగిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సత్తయ్య, కృష్ణ ముదిరాజ్, నాచారం సత్తయ్య, నరసింహ గౌడ్, అబ్దుల్ బారి బబ్బన్న, వేణు బాలరాజ్ బాల మల్లేష్ యాదవ్, మహబూబ్ పాషా, ఇంజనీర్ విగ్నేష్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర యోధులను స్మరించుకోవాలి




**మోత్కూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా మంగళవారం మోత్కూరు పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు మహనీయుల విగ్రహాలను మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే,డా.బి.ఆర్ అంబేద్కర్ శుభ్రపరచి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని, 77 సంవత్సరాల స్వాతంత్ర వేడుకల్ని ఘనంగా జరుపుకోవడానికి భారత ప్రభుత్వం ఆజాదికా అమృత్ మహోత్సవం పేరుతో క్యాంపియన్ చేపట్టిందని,దీనిలో భాగంగా పౌరుల్లో దేశభక్తి పెంపొందించేలా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య,రూరల్ అధ్యక్షులు దీటి సందీప్, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,గౌరుశ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం,ముత్తినేని తిరుమలేష్,ఎడ్ల రాము, కందుకూరి ప్రకాష్, మామిడాల యాకేష్,జెనకల దశరథ,అన్నెపు సత్యనారాయణ, నిలిగొండ మచ్చగిరి,పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ చేనేత అవార్డు అందుకున్న మార్కండేయ



**మోత్కూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జాతీయ చేనేత అవార్డు అందుకున్న మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ ను,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన గుండు ప్రసాద్ ను,రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన పోచం బిక్షపతి ని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోచం కన్నయ్య, వేముల నారాయణ,జిల్లా రవీందర్, వేముల నర్సయ్య, కొక్కుల వరలక్ష్మి,గుర్రం అంబదాసు, చిలక రాములు,రేగోటి సత్యనారాయణ, పోచం సత్యలక్ష్మి మహేశ్వరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన రైతు



**లోకేశ్వరం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మండలంలోని కన్నపూర్ గ్రామం నుంచి పంట చేలకు వెళ్ళే రోడ్డు హనుమాన్ ఆలయం నుండి బీరప్ప వరకు మంచినీళ్ళ చెరువు కట్ట పై, గ్రామం నుండి అష్ట కు వెళ్లే రహదారి ని ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు బురదమయంతో అస్తవ్యస్తంగా మారింది. దీంతో రైతులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇది గమనించిన యువ రైతు గిర్మాయి చిన్న దేవన్న జేసిబి సహాయంతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆయనను అభినందించారు.

## లారీ అసోసియేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మండలం ఐడిఏ పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నరసింహులు, జి.హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎమ్మె సత్తయ్య, మంకాల శ్రీశైలం, అన్వర్ పాషా, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు మాదిగ దండోరా అభినందనలు



**బాలాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా దేశ అత్యున్నత స్థానం తీర్పు వెలువరించిన తర్వాత డిల్లీ నుండి వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొర్రా రవి ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు భారీగా బయలుదేరి వెళ్ళారు. అంతకుముందు బాలాపూర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అదిలా అమ్రుష్ మాదిగ, బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు పుట్టగల రాము మాదిగ, బాలాపూర్ మండల ఇన్చార్జి తోట్ల శ్రీనివాస్ మాదిగ, మండల అధికార ప్రతినిధి వంక ఉపేందర్ మాదిగ, సోషల్ మీడియా ముచ్చర్ల ఆనంద్ మాదిగ, చింతుల్ల చిన్న మండల నాయకులు డీకే నరసింహ, దాసరి మహేందర్, మస్కూరి సుధాకర్, మంకాల శ్రీశైలం ఓలియా దాసరి జిల్లా నాయకులు బొల్లు రఘు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి



**తాండూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని గొట్టిగ ఖుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి, ఉపాధ్యాయులు చంద్రకళ ప్రభుత్వం పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి మాట్లాడుతూ రెండవ విడత ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రెండవసారి ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. 15 ఆగస్ట్ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ రోజున నిర్దేశించిన సమయానికి పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.

## రోగులకు రొట్టెలు పాలు పండ్లు పంపిణీ



**గోకవరం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, తోరం తేజ కిరణ్, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి





**కాకినాడ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా–2024 అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ముందుగా గొల్లల మామిడాడ హై స్కూల్ లో గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హైస్కూల్ నుండి మెయిన్ రోడ్డు వరకు దపాఠశాల విద్యార్థులతో భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి భారత్ మాతాకు జై అంటూ నినాదాలు గావించారు ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలను దేశమంతా ఒక పండగల నిర్వహించాలని సదుద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కూడా నివసించే ఇంటిపై, వ్యాపార స్థలాలపై జాతీయ జెండా ఉంచి మన ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను మరొక్కసారి గుర్తు చేశారు ప్రతి ఒక్కరు దేశం పట్ల ప్రజల పట్ల గౌరవప్రదంగా జీవించాలని విద్యార్థులు దశనుండే దేశం పట్ల గౌరవభావం భక్తి భావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం, గొల్లల మామిడాడ ఎన్డిఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 పడకల ఆసుపత్రి కోసం సంతకాల సేకరణ



**మోత్కూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మోత్కూరులో 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం కేంద్రానికై బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంతకాల సేకరణ ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ 30 పడకల ఆసుపత్రి లేకపోవడం వల్ల ఏదైనా ప్రజలకు అనారోగ్యంతో పాటు వివిధ వ్యాధులతో సమస్యలు ఏర్పడినప్పుడు ఇక్కడ సరైన వైద్యం లేక జిల్లా కేంద్రమైన భువనగిరి తో పాటు హైదరాబాద్, సూర్యాపేట,నల్లగొండ, జనగామ వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. మోత్కూరు నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు 6 ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ మారినప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు గానే ఉందన్నారు. గతంలో తాలుక కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండలం మరో నాలుగు(అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు (ఎం) నార్కట్ పల్లి మండలాలకు అనుసంధానంగా ఉందన్నారు.ఇక్కడ 30 పడకల ఏర్పాటు చేసినట్లయితే దాదాపుగా 80 గ్రామాల మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి వీలు ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఇక్కడ పోస్ట్ మార్టం సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏదైనా అకాల మరణం పొందింతే రామన్నపేట కు వెళ్ళవలసి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా 30 పడకల ఆసుపత్రి,పోస్ట్ మార్టం కేంద్రానికై అధికారులు,ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య,గంజి రాములు, గంజి సత్తయ్య,నరేష్ వెంకటేష్,మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి రెడ్ రన్ ఎయిడ్స్ పై క్విజ్




**ఉప్పల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెడ్ రన్ 5 కె రన్ ఎయిడ్స్ క్విజ్ ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ప్రారంభించగా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి జె విశ్వనాథ్ కుమార్ నిర్వహించారు. ఎయిడ్స్ హెచ్ ఐ వి సంక్రమణ, వ్యాప్తి, నివారణ, నియంత్రణా విధానాలపై అందరికీ విస్తృత అవగాహన అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ కోరారు. ఎయిడ్స్ రహిత సమాజానికి అందరూ పాటు పడాలని కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి క్లస్టర్ కార్యక్రమ సమన్వయ కర్త ఎం.సంజీవ్ ఎయిడ్స్ అంతం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎయిడ్స్ క్విజ్ కార్యక్రమాన్ని డాక్టర్ రవి ప్రసాద్, డాక్టర్.జి.తిరుపతయ్య నిర్వహించారు. రెడ్ రన్ ని డాక్టర్ రాజశ్రీ, డా.సిహెచ్ సత్యనారాయణ, కె.గీత నిర్వహించారు. రెడ్ రన్ లో, ఎయిడ్స్ క్విజ్ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా సిబ్బంది సి. సరస్వతి, వి.చారి, డి.అశోక్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి






**శేరిలింగంపల్లి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కొండాపూర్,మాదాపూర్, చందానగర్ కార్పొరేటర్లు,హమిద్ పటేల్ జగదీశ్వర్ గౌడ్ మంజులా రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మియాపూర్ లోని అశోక్ గ్రాండ్ హోటల్ లో శేరిలింగంపల్లి టియుడబ్ల్యుజె–ఐజేయు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. శేరిలింగంపల్లి ప్రాంతాలలో అనేక సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న పాత్రికేయ వృత్తిలో ఉంటూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా జర్నలిస్టు సొంత ఇంటి కల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా చందానగర్ లో కేటాయించిన స్థలాన్ని ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని వారు ఈ సమావేశంలో హామీ ఇచ్చారు. అనంతరం శేరిలింగంపల్లి వర్కింగ్ జర్నలిస్ట్ సంగం నూతన కమిటీ సభ్యులందరికీ వారు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మీయ సత్కారాన్ని స్వీకరించిన అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన కార్పొరేటర్లు కు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే– ఐజేయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు ఎండి సలీం, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు తిరుపతి రెడ్డి, మాధవ రెడ్డి, శ్యామ్, ప్రణయ్ ముదిరాజ్, దూపం ప్రసాద్,ఎండి యాసిన్,సాద నరేష్, మహేందర్,కుమార్, మణికంఠ, నాగరత్నం, వరుణ్ ప్రవీణ్, నర్సింహులు, శంకర్, శరీఫోద్దీన్,సతీష్ వెంకటేష్ గౌడ్ లక్ష్మణ్ సతీష్,శంకర్, నరసింహ్మా, షకీల్, విజయ్,శశి భూమేశ్ షఫీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశ భక్తి భావన పెంపొందించాలి

### ఎస్పీ సుబ్బరాయుడు




**తిరుపతి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నుండి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం వరకు టూరిజం మరియు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తిరుపతి నగరపాలక కమీషనర్ నారపు రెడ్డి మౌర్య, తిరుపతి ఎస్పీ సుబ్బ రాయుడు, సంబంధిత అధికారులతో కలసి పాల్గొన్నారు. తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వాహణకు ముందు మన జాతీయ జెండా కేవలం ప్రభుత్వ భవనాల పైన మాత్రమే ఎగురవేసేవారమని స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేయాలని, ర్యాలీలు, పోటీలు, మారథాన్ లు వంటివి జరిపి తద్వారా ప్రజలలో అవగాహన దేశ భక్తి,ఐకమత్యం పెంపొందించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉందని ప్రతి ఒక్క యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో లక్ష్యాలను ఏర్పరుచుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు టూరిజం శాఖ అధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపెంద్రనాథ్ రెడ్డి, ప్రొఫెసర్ రజనీ, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సీసి క్యాడెట్లు, సంబందిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి: ఎమ్మెల్యే



**యఖత్ పుర, ఆగస్ట్ 13 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల ను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని యాకత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. మంగళవారం తలబ్ చంచలం డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. నాషేమెన్ నగర్ లో కొనసాగుతున్న సి సి రోడ్లు, వాటర్ లైన్ పనులను పరిశీలించారు. 71 లక్షలతో పనులను చేపడుతున్నట్లు తెలిపారు. త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. డివిజన్లో ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## ఆర్టీసీ బస్సుల బుకింగ్ పై 10 శాతం రాయితీ

### డిపో మేనేజర్ సుధాకర్



**మేడ్చల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మేడ్చల్ ఆర్టీసీ డిపో బస్సులను శ్రావణమాసం శుభ ముహూర్తల సందర్భంగా పండుగలు శుభకార్యాలయకు బస్సులు బుకింగ్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 3 వరకు ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని రకాల బస్సులు ఈ రాయితీ సౌకర్యం వస్తుందని అన్నారు. డిపో పరిధిలో ప్రజలు, మేడ్చల్ పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు.

## ఓటర్ జాబితాపై ఇబ్బందికి శిక్షణ



**తాండూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను అనుసరించి ఓటరు జాబితాను సిద్ధం చేసే ప్రక్రియపై గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల అభివృద్ధి కార్యాలయ సూపరింటెండెంట్ విజయలక్ష్మి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో మండల అభివృద్ధి కార్యాలయ సూపరింటెండెంట్ విజయలక్ష్మి అధ్యక్షతన డిజిటల్ పద్ధతిన కార్యదర్శులకు ఓటరు జాబితా మార్పుల, చేర్పులపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు షేర్ ఖాన్, మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాఠశాల కోసం స్థల పరిశీలన

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, తహసిల్దార్ రాధ





**అమీన్ పూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మండల తహసిల్దార్ రాధా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవనాలు నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం స్థలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల మరియు పోలీస్ స్టేషన్ లకు సైతం స్థలాలను కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చౌటకూరి బాల్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అపోహాలు వీడి అవయవ దానం చేయాలి




**విశాఖపట్నం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఒకరి అవయవ దానంతో కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కావున అ పూహాలు విడనాడి అవయవ దానం చేసేందుకు ముందుకు రావాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. అవయవదాన్ని తప్పు కాదని మహోత్తరమైన కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని ఉడా చిల్డ్రన్స్ ఏరియాలో మంగళవారం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

## మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు వినతి

### మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**మల్లాపూర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** చర్లపల్లి రైలు మార్గంలోని మల్లాపూర్ డివిజన్ లో రైల్వేస్టే షన్ ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే డిఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాదిని కలిసి మాజీ కౌన్సి లర్ కేశవరం ఆంజనేయులు వినతిపత్రం అందించారు. చర్ల పల్లి టర్మినల్ కాబోతుండ టంతో ఈ ప్రాంతం రద్దీగా మారుతుందని, స్టేషన్ నిర్మా ణంతో ఎంఎంటీఎస్ సర్వీలకు హాల్ట్ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు ఈ విషయమై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే మల్లాపూర్, హెచ్ బి కాలనీ వాసులకు అనుకూలంగా ఉంటుందని ఈ సందర్భంగా వెల్లడించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ మల్లాడి త్వరలో జరగబోయే జనరల్ బాడీ మీటింగ్లో ఈ అంశమే చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు కేశవరు ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ బాబు,సతీష్ గౌడ్, నరసింహ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కేశవరం యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

## పోరు మా వాట మాకే పుస్తకావిష్కరణ



**వలిగొండ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో చట్టసభల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లపై "పోరు మా వాటా మాకే"అనే పుస్తకాన్ని ప్రముఖ కవి జూలూరు గౌరీ శంకర్ రచించారు. ఈ పుస్తకాన్ని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సాంబశివుడి స్తూపం వద్ద బీసీ నాయకులు పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కుల గణన బీసీ రిజర్వేషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్ల పెంపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న 23శాతం నుండి 42 శాతానికి పెంచాలని వారు డిమాండ్ చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా పెట్టింది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేమంతో మాకంత అనే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దంతూరి నరేష్ కుమార్, కునపూరి శ్రీశైలం, వీరస్వామి ,సాయి, బన్నీ ,మహేష్, గిరిబాబు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు భద్రతా చెక్కులు

### అందజేసిన కమిషనర్ సుదీర్ బాబు



**మల్కాజిగిరి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ లో పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాజు, వసంత ప్రసాద్ కుటుంబ సభ్యులకు కమిషనర్ సుధీర్ బాబు ఎక్స్ గ్రెషియా చెక్కులు అందజేయడం జరిగింది. రాజు కుటుంబ సభ్యులైన వారి నాన్నకు, అమ్మకు, భార్య ఇద్దరు పిల్లలకు లక్ష 60 వేల రూపాయల చొప్పున సహా మొత్తం ఎనిమిది లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. వసంత ప్రసాద్ భార్యకు, అమ్మాయికి నాలుగు లక్షల 56 వేల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. వారికి రావాల్సిన పెండింగ్ బిల్స్ ఏవైనా ఉంటే త్వరగా మంజూరు అయ్యే విధంగా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 20తో.. దేవాలయ సభ్యత్వ నమోదుకు ఆఖరు

### కొత్త సభ్యత్వానికి దరఖాస్తు చేసుకున్న 325 మంది గ్రామస్తులు



**అంబర్ పేట్, ఆగస్ట్ 13 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 20వ తేదీతో ముగియనుంది. ఈనెల 5వ తేదీన సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మహంకాళి దేవాలయ ఆవరణలోని కార్యాలయంలో సభ్యత్వ నమోదు కమిటీ ప్రతినిధులు రాఘవేందర్ రెడ్డి, శిశు పాల్ ముదిరాజ్, ఓంకార్ గౌడ్, లింగం, ఆర్.అశోక్ కుమార్, అజయ్ కుమార్ తదితరులు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటివరకు 325 మంది వెయ్యి రూపాయల సభ్యత్వ నమోదు రుసుము, నాలుగు వేల రూపాయలు దేవాలయం డెవలప్మెంట్ కోసం చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1953 సంవత్సరం నుండి అంబర్ పేట్ గ్రామ నివాసి అయిన వారు మాత్రమే కొత్త సభ్యత్వానికి అర్హులనీ తెలిపారు. అర్హులైన వారు తమ ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సన్మానం



**తిరుపతి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని రేణిగుంట విమానాశ్రయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ పి.సి.రాయులు కలిసి సన్మానించారు. శ్రీహరికోట- షార్ పర్యటనలో బాగంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి పంచాయతేజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి విమానాశయంకు చేరుకొన్న సందర్భంగా డాక్టర్ రాయులు, దిశా గ్రామీణాభివృద్ధి పంచాయతేజ్ ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంబంధిత కేంద్ర మంత్రత్వ శాఖలలో సభ్యులు డాక్టర్ పి సి.రాయులు స్వాగతించి, ఆయన సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల ధర్నా



### సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

**సిరిసిల్ల, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, మరి పెండింగ్ కోడిగుడ్ల బిల్లులు,పెరిగిన వేతనాలు,ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా సౌకర్యం,ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు,అలాగే వంట సామాగ్రి ప్రభుత్వం ఉచితంగా అందించాలి. కార్మికులకు ఆరోగ్య హెల్త్ కార్డులు, డ్రెస్ కోడ్, మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు లక్షల వరకు వైద్య సహాయ ఖర్చు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని విస్మరించకుండా వెంటనే కార్మికులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి, అధికారుల వేధింపులు మానుకునే విధంగా తగు చర్యలు తీసుకొని ఈ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి, ధర్నా అనంతరం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి,సిఐటియు జిల్లా కార్యదర్శి, కోడం రమణ,అలాగే మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్,మరి సిఐటి జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, మధ్యాహ్న భోజన కార్మికులు బొంగోని అశోక్,నరసయ్య, యశోద రెడ్డి, బాబాయ్, నరసవ్వ, రాధా,లక్ష్మి,ఎల్లవా తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

**పాలకుర్తి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల హైస్కూల్లో వి ఆర్ ఫౌండేషన్ ద్వారా 80 మంది పిల్లలకు గొడుగులు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ సమావేశానికి అధ్యక్షతన వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెన్నెల ఉమారాణి మొగులూరు యాకయ్య గౌడ్, మాట్లాడుతూ ఒక వంద మందికి పంచేకొద్ది తరుగుతుంది ధనం వందమందికి పెంచేకొద్దీ పెరుగుతుంది విద్య' లో ఉన్న గొప్పతనాన్ని తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి స్నేహభావ సంబంధాన్ని కలిగి ఉంటుందని విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండి విద్యార్థి దశ నుండే టెక్నాలజీ పరంగా ముందుండాలని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు వచ్చే పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ లో ప్రతి ఒక్కరూ 100 శాతం మార్కులు సాధించి విద్యార్థులు పాఠశాల తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని ప్రతి ఒక్క విద్యార్థి ఒక గోల్ ను ఏర్పరచుకొని అది నెరవేర్చుకునే దిశలో పయనించాలని చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉపాధ్యాయులు చెప్పే మంచి విషయాలను ' నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హెచ్ఎం ప్రవీణ్ కుమార్ సార్ ముఖ్య అతిథి గా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార్ గౌడ్ విశిష్ట అతిథి



తోటకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ" విద్యార్థులకు సహాయం చేయాలని దృఢ సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఒక వి ఆర్ (వెన్నెల ఫౌండేషన్ కు) మాత్రమే సాధ్యమని ఇలా ప్రోత్సహించే వ్యక్తులు ఫౌండేషన్ లో ఉండడం చాలా అభినందనీయం అని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో వి ఆర్ (వెన్నెల ఫౌండేషన్) ద్వారా వెన్నెల ఉమా రాణి మొగులూరు యాకయ్య చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. దీనికి గ్రామ పెద్దలు అధ్యక్షులు చింత వెంకన్న చైర్మన్ గర్వందుల వీరస్వామి సంపత్ మల్లయ్య అక్కిరెడ్డి శీను మార్త శేఖర్ దేవర ఎంకన్న తదితర పెద్దలు టీచర్లు పాల్గొన్నారు.

## జ్వర లక్షణాలను గుర్తించి.. వైద్య పరీక్షలు నిర్వహించాలి

### మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్

**తాండూరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఫీవర్ సర్వేలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలకు పర్యటించి, ఇంటింటికి సందర్శించి జ్వర లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, వారిని స్థానిక ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించడం జరుగుతుందని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ వెల్లడించారు. ఆరోగ్య సిబ్బందికి మండల పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆషా డే ను పురస్కరించుకుని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల అధ్యక్షతన ఆరోగ్య కార్యకర్తలతో, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జులై 1వ తేదీ నుండి ఆగస్టు 13వ తేదీ వరకు ఫీవర్ సర్వే నిర్వహించగా మండల పరిధిలోని 6 మందికి టైఫాయిడ్ జ్వరం నిర్ధారణ అయిందని తెలిపారు. వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. వారు ఆరోగ్యంగానే ఉన్నారని స్పష్టం చేశారు. ప్రసవం అయిన బాలింతల ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది సందర్శించి నవజాత శిశువుల ఆరోగ్య



స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా చిన్నారుల ఆరోగ్యంతో పాటు, చిన్నారులలో చురుకుదనం ను గుర్తించాలని వెల్లడించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. మహిళలు గర్భిణీ స్త్రీలుగా నిర్ధారణ అయిన వెంటనే మాతా శిశు ఆరోగ్య కార్డులో వారి పేర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ ఎలిజిబెత్, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి లు పుష్పలత , మణిమాల, ఎం. ఎల్. హెచ్. పి లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాలను అభివృద్ధి చేయాలి

### పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్

**వలిగొండ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో విద్యార్థి సమస్యలు గురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఏడు వేల కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు అభివృద్ధి చేయాలి గురుకుల పాఠశాలలో పిల్లలు చచ్చిపోతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటు ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం



వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో గొలుసుల మధు,వైష్ణవి,మహేష్, విఘ్నేశ్వరి, సంధ్య, మారుతి, భాస్కర్, ఉమాదేవి, వాసు,తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి పి హెచ్ సి లో మందుల కొరత

### రోగులకు తప్పని ఇక్కట్లు



**కారేపల్లి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** కారేపల్లి సర్కార్ దావాఖానకు మందులు పలు సరఫరా నిలిచిపోయాయి. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదే తరుణంలో సర్కార్ వైద్య సేవలు ప్రజలు అందక పోవడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించే లోపే మృతి చెందుతున్నారు. దవఖాలలో సూదికి, మందులు లేకపోవడంతో చీటీలు రాసి బయట మెడికల్ షాపులో కొనుగోలు చేసుకుని వస్తేనే ఇంజక్షన్ ఇస్తామని సిబ్బంది సూచించడం తీరు పట్ల ప్రభుత్వంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సర్కార్ దావఖానలో పరిస్థితులు ఇదే విధంగా ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలై వచ్చిన వారికి ఆయింట్మెంట్లు లేవని, జ్వరంతో వచ్చిన వారికి పారాసిటిమాల్ సూది మందు లేదని చెప్పడంతో రోగులు ఆర్ఎంపీలు వద్దకు వెళ్తున్నారు. గ్యాస్ ప్రాబ్లం, దగ్గు జలుబు అంటీబయాటిక్లు తదితర మందులు కూడా లేవని సిబ్బంది తెలుపుతున్నారు. 41 గ్రామ పంచాయతీలతో సుమారు 55 వేల మంది జనాభా ఉన్న కారేపల్లి మండలంలో నిత్యం ప్రభుత్వ దవఖానకు 300 ప్రభుత్వ వైద్య సేవల కోసం వస్తూ ఉంటారు. కానీ పేదలకు వైద్యం అందక గ్రామాలలో ఆర్ఎంపీలు దిక్కవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా డి ఎం హెచ్ ఓ స్పందించి పి హెచ్ సి లో సూది, మందుల కొరత లేకుండా చూడాలని స్థానికులు వేడుకున్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన తుంగతుర్తి రవి

### పీర్జాదిగూడలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి పత్రం



**మేడిపల్లి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ను కలిశారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని, పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఈనెల 21న పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కు విజ్ఞప్తి చేశామని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు టీ.రామయ్య, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు ముదిగొండ రమేష్, మహ్మద్ మజర్, యాసారం నగేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి 60 కోట్లు కేటాయించండి

### మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో నూతన రోడ్ల నిర్మాణాలు, రహదారుల మరమ్మతుల నిమిత్తం 60 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞాపన పత్రం అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి సీతను కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై ఆయన చర్చించారు. ప్రధానంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలోని గ్రామాల పరిధిలో నూతన కాలనీలో ఏర్పాటు అవుతున్న తరుణంలో రహదారుల నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశమని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నూతన రహదారుల నిర్మాణానికి 43 కోట్ల రూపాయలు, రహదారుల మరమ్మత్తులకు 17కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క త్వరలోనే ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

## యమ్నంపేటలో కూల్చివేతలు



**ఘట్కేసర్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మండలం యమ్నంపేట సర్వేనెంబర్ 91 లోని ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని ఘట్కేసర్ తహశీల్దార్ డిఎస్ రజిని ఆదేశాలతో, ఆర్ఐ సాయిరాం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ సాయిరాం హెచ్చరించారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో తిరంగా యాత్ర




**వరంగల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో తిరంగ యాత్ర పోచమ్మమైదాన్ నుండి పటేల్ విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని జాతీయ త్రివర్ణ జెండాలతో మహిళ మోర్చా నాయకురాలతో కలసి తిరంగ యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతిరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు భరత్ వీర్, జిల్లా మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిపిఎం పోస్టును భర్తీ చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**వలిగొండ, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న బీపీఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వర్కట్ పల్లి గ్రామంలో బిపిఎం పోస్టు ఖాళీగా ఉండడం వల్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలు గత ఆరు నెలలుగా పని చేసిన వారి కూలీ డబ్బులు వారి చేతికి అందలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అదేవిధంగా అనేకమంది పెన్షన్ దారులకు సకాలంలో పెన్షన్లు అందకపోవడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం అధికారులు బిపిఎం కాళీ పోస్టును భర్తీ చేసి ఉపాధి హామీ కూలీల పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేగురి నరసింహ, ఉపాధి హామీ కూలీలు గుర్రం అంజయ్య, మీసాల ఇస్తారి, ఐతరాజు బుచ్చయ్య, బంగారు బొందయ్య, మీసాల పోశయ్య, కందుకూరి బుచ్చయ్య,ఐతరాజు నరసింహ,షేక్ కరీం ,మీసాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్లలో ఏడు కోట్ల అవినీతి

### కేసీఆర్ కుటుంబం పై నిప్పులు చెరిగిన

### డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



**డోర్నకల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ జిల్లా జిల్లా డోర్నకల్ మండలంలో యంపీడిఓ కార్యాలయంలో 125 కళ్యాణ లక్ష్మి చెక్కులు ,138 సిఎం సహాయ నిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, మాట్లాడుతూ ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని రైతు రుణమాఫీతో రైతుల కష్టాలలో పాలుపంచుకున్న కల్వకుంట్ల కుటుంబం అంటేనే కూల్చే కుటుంబమని డబల్ బెడ్ రూమ్ దగ్గర నుండి మొదలు పెడితే మేడిగడ్డ ప్రాజెక్టు వరకు కూలిపోయాయని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్రూములు అవినీతికి పాల్పడ్డాయని చిన్నగూడూరు మండలంలో పేదలకు అందవలసిన డబల్ బెడ్ రూమ్ లు అక్రమార్కులు సుమారు ఏడు కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు డోర్నకల్ నియోజకవర్గానికి 3500, వందల డబల్ బెడ్ రూములు మంజూరు అయ్యాయని నిజమైన లబ్ధిదారులకే అందచేస్తామని పేర్కొన్నారు.

# బోడుప్పల్ పిర్జాదిగూడ చెరువులను కాపాడండి

### హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నేతలు



**బోడుప్పల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం హైడ్రా కమిషనర్ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను, నాలాలను, చెరువులను పర్యవేక్షించడం జరిగిందన్నారు. నల్లచెరువు పీర్జాదిగూడ, ఉప్పల్, బోడుప్పల్ కు సంబంధమై ఉన్నటువంటి 83 ఎకరాల చెరువు అన్నారు. ఈ చెరువు చుట్టూ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ను కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.




**78 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని కాచిగూడ పోలీసులు రైల్వే స్టేషన్, బస్టాండ్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ కె.చంద్రకుమార్, ఎస్సై నరేష్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, బస్టాండ్లలో ప్రయాణికుల బ్యాగులను, అనుమానస్పద వస్తువులను పోలీసులు తనిఖీ చేశారు.**

*-కాచిగూడ, ఆగస్ట్ 13 (నిఘా న్యూస్):*

# ఔషధాల తయారీలో.. అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** జీనం వ్యాలిలోని కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ బయోటెక్, బయోలాజికల్ ఇ లిమిటెడ్ ను స మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు సందర్శించారు. వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణంపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపకుండా సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని ఫార్మ సంస్థలకు సూచించారు. ప్రామాణిక ఆపరేటింగ్ విధానంలో ఔషధాల తయారీలో క్రమబద్ధమైన పద్ధతిలో పరిశోదనలు చేస్తూ వాటి నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా ఔషధాలు తయారి చేయడం పై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఔషధాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. ప్రపంచ నిర్దిష్ట ప్రమాణాల నిబంధనల అనుగుణంగా ఔషధాలు తాయారు చేయలన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణ విధానములో చేయుచున్న పరిశోధనలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఉత్పత్తియైన ఔషధాలను తరచుగా నాణ్యత పరమైన తనిఖీని (క్వాలిటీ కంట్రోల్ ) నిర్వహించాలన్నారు. ఔషధాల తయారీలో బాగంగా డ్రగ్స్ ను శుభ్రపరచడం, స్టెరిలైజేషన్ అండ్ నాన్ స్టెరిలైజేషన్, కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భముగా కలెక్టర్ సూచనలు చేశారు. ఔషధాలలో ఉత్పత్తి కోసం వివరణాత్మకమైన పరిశోధన మరియు అభివృద్ధి కై చర్యలు చేపట్టాలని ఔషధాల నిల్వ మరియు రవాణా కోసం అంతర్జాతీయ ప్రమాణాల చర్యలు తీసుకోవడంకై




నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్యోగులకు తరచుగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఔషధాల నిల్వల కోసం నాణ్యత పరమైన తగు భద్రతా చర్యలు, ఊహించని ప్రమాదాల సమయంలో ఉద్యోగుల పట్ల భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔషధాల ఉత్పత్తిని పెంచి సామాన్య ప్రజలకు వ్యయబారం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో అధికారులు ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ డిఐసి, కె.చంద్ర శేఖర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్, ఎం.వి.వెంకటశేఖర్, జి. సాయి కృష్ణ, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ లు, టిఐఐసి అధికారులు అనురాధ, జోనల్ మేనేజర్, డి వినయ్ కుమార్, ఐఏఎల్ఏ కమిషనర్ కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రంలో ఉన్నారు.

# తిరుపతి అప్పలాయగుంటకు బస్సులు నడపండి

### బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తిరుపతి పూడి అప్పలాయకుంటకు గతంలో మాదిరిగా బస్సులు నడపాలని బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట దిన దినాకి అభివృద్ధి చెందుతుందని,అక్కడికి రోజూ వందల సంఖ్యలో స్వామివారి దర్శనానికి భక్తులు వస్తుంటారని చెప్పారు.ముఖ్యంగా ప్రతి శనివారం కొన్ని వేలమంది స్వామివారి దర్శనానికి వస్తుంటారని తెలిపారు. అయితే భక్తులకు అవసరమైన బస్సు సౌకర్యం మాత్రం ఏర్పాటు ఆర్టీసీ చేయలేదని హరినాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.తిరుపతి నుండి రామచంద్రాపురం మీదుగా వయా అప్పలాయగుంట పుత్తూరు వరకు గతంలో నాలుగు ఆర్టీసీ బస్సులు నడిపే వారని,అయితే గత కొంతకాలంగా బస్సులను పూర్తిగా రద్దు చేశారన్నారు. ఈ బస్సులను రద్దు చేయడంతో అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పుత్తూరు నుండి ప్రతిరోజు అనేకమంది భక్తులు ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తున్నదన్నరు.



అలాగే ఈ మండలాల నుంచి అనేక మంది విద్యార్థులు పుత్తూరులోని కాలేజీలకు వెళ్లుతూ వున్నరని,వారు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు పండించిన పంటలను తిరుపతి, పుత్తూరు మార్కెట్ తీసుకెళ్లాలంటే వారి కష్టాలు వర్ణాతీతంగా మారాయని తెలియజేశారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గతంలో మాదిరిగా బస్సులు నడపాలని కోరారు. పూర్వంలా బస్సులు నడపకుంటే రామచంద్రపురం మండలి కూడలిలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు.

# నాయి బ్రాహ్మణులకు పాలకమండలిలో స్థానం కల్పించాలి



**తిరుపతి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి నాద నీరాజనాలతో మంగళ వాయిద్యాలు నడుమ కొనెదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని నాయి బ్రాహ్మణల సంఘం ఆవులపాటి బుజ్జిబాబు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మంగళవారం టీటీడీ మహిళ చురకల వ్యవస్థాపక అధ్యక్షులు కాగ్గనపల్లి రాధా దేవి ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సంఘం వారు మాట్లాడుతూ నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్ ప్రకారము రాష్ట్ర దేవాదాలలో నాయి బ్రాహ్మణులకు పాలకమండలి సభ్యులుగా చోటు కల్పించాలని ఆ సంఘం సభ్యులు ఆవులపాటి బుజ్జిబాబు కోరారు. నాదనీరాజనాలతో మంగళ వాయిద్యాలతో శ్రీవారిని మేలుకొలిపే నాయి బ్రాహ్మణులు భక్తుల తలనీలాలు తీసే సేవకులుగా అదేవిధంగా భగవంతుని ఊరేగింపులో భక్తి భావంతో ఉత్సవాలలో నాదస్వర కచేరీలతో దేవుళ్ళకు సేవ చేస్తున్న నాయి బ్రాహ్మణులకు గవర్నర్ ఆర్డినెన్స్ ప్రకారము ఖచ్చితంగా పాలకమండలలో నాయి బ్రాహ్మణులకు సభ్యులుగా అవకాశం కల్పించాలని ఆర్డినెన్స్ జారీ చేశారని తెలుపారు, ప్రజలను భక్తుల నందు మన్ననలను పొందుతున్న నాయి బ్రాహ్మణులకు దేవాదాయ శాఖ సంబంధిత దేవాలయాలలో తమకు సమర్చిత స్థానం కల్పించాలని కూటమి నాయకులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అలాగే ఉప ముఖ్యమంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ ని నారి శివమణి అవార్డు గ్రహీత రాధాదేవి కలిసి తమకు టిటిడి బోర్డు సభ్యురాలుగా పదవి కల్పించాలని కోరారు.



**చిలుకోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద రామారావు అరుణ, దంపతుల కుమార్తె వివాహం జరిగిన సందర్భంగా ప్రభుత్వం తరుపున ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు.**

*-డోర్నకల్, ఆగస్టు 13 (నిఘా న్యూస్):*

# మంత్రిని కలిసిన ప్రజా ఆరోగ్య సదస్సు ప్రతినిధులు



**తిరుపతి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** విజయవాడలోని ఏపీఐఐసీ కార్యాలయము నందు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన ప్రజా ఆరోగ్య సదస్సు ప్రతినిధులు. తిరుపతిలో ఆగస్టు నెల 29,30, 31 తేదీలలో మూడు రోజులు ప్రజా ఆరోగ్య రాష్ట్ర సదస్సు ఆహ్వానం పలికిన డాక్టర్ సునీత శ్రీగిరి ప్రజా ఆరోగ్య సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, సదస్సు జాయింట్ సెక్రెటరీ వీర కిరణ్. పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఎస్ వి వైద్య కళాశాలో సామాజిక వైద్య విభాగం వారి ఆధ్వర్యంలో వన్ హెల్త్, ప్రజా ఆరోగ్య సమస్యల పైన మూడు రోజుల సదస్సు నిర్వహించడం, అందులో ప్రజా ఆరోగ్యం పట్ల పలు అంశాలు మీద చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇలాంటి సదస్సులు ఎంతైనాఅవసరం ఉందని, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా ఆరోగ్య సదస్సుకు ఆహ్వానించడం జరిగింది. తదుపరి డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరసింహం ను సదస్సుకు ఆహ్వానించడం జరిగింది. అందుకు అందరూ సానుకూలంగా స్పందించి సదస్సుకు వస్తామని తెలిపారు.

# గర్భవతులకు సాముహిక సీమంతాలు

### పిల్లలకు సాముహిక అన్న ప్రసన్న కార్యక్రమం

### చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్, తిరుపతి (అర్బన్)



**తిరుపతి, ఆగస్టు 13 (నిఘా న్యూస్):** తిరుపతి (అర్బన్) ప్రాజెక్ట్ పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీ అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన డాక్టర్లు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల పరిధిలోని గర్భవతులకు సాముహిక సీమంతాలు, పిల్లలకు సాముహిక అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని గర్భవతులకు, బాలింతలకు, కిశోరి బాలికలకు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అక్కడే ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహాని సందర్శించి అక్కడ ఉన్న వసతి సదుపాయలు పరిశిలించి, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్తడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా అధికారిణి ఎస్, జయలక్ష్మి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిణి జి.సుధారాణి సూపర్ వేజర్ లు అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాలు అంగన్వాడి ప్రాంత పరిధిలోని మహిళలు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్పేస్ ఎకానమీలోనూ భారత్ ముద్ర

### శ్రీహరికోట షార్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

**శ్రీహరికోట, ఆగస్ట్ 13 (నిఘా న్యూస్):** సామాన్యుడు ఈ రోజు ఎంతో ఆనందంతో అనుభవిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాల ప్రతిఫలాల వెనుక. జీవితంలో సుఖాలను, సంతోషాలను, బాధలను, బంధాలను సైతం త్యాగం చేసిన ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుంది. అంతరిక్ష పరిశోధనలే ప్రాణంగా పని చేస్తున్న ఎందరో మహానుభావుల పరిశ్రమ దాగుంది. దేశం కోసం, జాతి కోసం తమ సొంత కుటుంబాలను, ఇష్టాలను వదులుకొని, అవమానాలు, అవహేళనలను పట్టించుకోకుండా ముందుకు సాగిన గొప్ప వ్యక్తుల సాహస ప్రయాణం దాగుంది. వారే ఈ దేశానికి నిజమైన హీరోలు. ఆ అన్ సంగ్ హీరోలే నాకు నిజ జీవిత హీరోలుగా అనిపిస్తారు. తెరపై కనిపించకుండా దేశం కోసం జీవితాన్ని ధారబోసిన శాస్త్రవేత్తలు నాకు నిజమైన స్ఫూర్తిప్రదాతల'ని ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ (షార్) నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ చిన్నారులు, కళాశాల యువత, షార్ శాస్త్రవేత్తలు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఒక ఫార్ములా కనుక్కోవడానికి కాని, ఓ ప్రయోగం నిర్వహించేందుకుగానీ శాస్త్రవేత్తలు చేసే మేధో మధనం చాలా విలువైనది. ఆలోచనల్లో పడి వారు నిద్ర, ఆహారానికి కూడా ఒక్కోసారి దూరం అవుతారు. దేశానికి ఏదో ఒకటి చేయాలనే తపన, ఏకాగ్రత, శ్రమ అమూల్యమైనవి. వారికి ఈ దేశం ఏమిచ్చినా రుణం తీర్చుకోలేదు. అలాంటి హీరోలు ప్రజలకు తెలియాలి. వారు యువతలో నిరంతరం స్ఫూర్తి నింపాలి. చిన్నచిన్న విషయాలకే తల్లడిల్లిపోయే నేటి తరం యువతరానికి శాస్త్రవేత్తలు స్ఫూర్తిప్రదాతలుగా మారి, దారి చూపాలి. శాస్త్రవేత్తల కష్టాన్ని జాతి గుర్తించాలి. వారికి తగిన గౌరవం ఇవ్వడం, వారి మాటలను జాగ్రత్తగా వినడం ద్వారా కచ్చితంగా అవి గొప్ప జీవితం వైపు తీసుకెళ్తాయి. బలంగా కోరుకుంటే మంచి తప్పకుండా జరుగుతుంది, నేను నెల్లూరులో చదువుకున్నాను. నాకు చిన్నప్పటి నుంచి శాస్త్రసాంకేతిక రంగాలు, అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ ఉండేది. స్కూల్లో టీచర్ ను పదేపదే దీనిపై ప్రశ్నలు అడిగేవాడిని. టీచర్ నాలో ఉన్న తపనను గుర్తించి... నన్ను స్కూలు సైన్స్ టీంలో వేసి ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం మీద ఓ నమూనా తయారు చేసి తీసుకురమ్మన్నారు. నానా రకాల పాట్లు పడి అప్పుడున్న వనరులతో సాధారణ పేపర్ నమూనా తయారు చేయడానికే నాకు చుక్కలు కనిపించాయి. మరి అంతరిక్షంలోకి ప్రయోగించే, అక్కడ పని చేసే ఉపగ్రహాల తయారీకి, వాటి ప్రయోగానికి శాస్త్రవేత్తలు ఎంత కష్టపడతారో అన్న ఆలోచన నాకు శాస్త్రవేత్తలపై అమితమైన గౌరవాన్ని పెంచింది. వారు చేసే ప్రయోగాలకు జీవితం ధారబోస్తారు. అందరికీ అవసరమయ్యే సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వారు నిత్యం శ్రమిస్తారు. నెల్లూరులో ఉన్నపుడు శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగిస్తారని తెలుసుకొని ఎప్పుడైనా ఇక్కడకు రావాలని అనుకునేవాడిని. అయితే చాలామంది పోలీసులు ఉంటారు. శాస్త్రవేత్తలు, అధికారులు ఉండే ఈ ప్రదేశానికి నేను అసలు వెళ్లలేను అనుకునే దగ్గరే నా ఆలోచన ఆగిపోయేది. అనుకోకుండా ఈ రోజు ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం యాదృచ్ఛికం అయినా, జీవితంలో మంచిని బలంగా కోరుకుంటే అవుతుందనడానికి ఇది నిదర్శనం. దేశానికి సేవ చేయడం మహద్భాగ్యం భారతదేశంలో ఉన్న ఎంతో విలువైన శాస్త్రవేత్తలు, నిపుణులు నిజమైన దేశభక్తులు. వారి మేధస్సులోని అపార జ్ఞానం దేశానికి మాత్రమే చెందాలని భావించడం వారి దేశ భక్తికి నిదర్శనం. సగటు భారతీయుడి విలువలకు తగ్గట్టుగా కడదాకా నా దేశం, నా నేల అనుకునే మనస్తత్వం మనందరినీ కలుపుతుంది. విదేశాలకు వెళ్లే వీలున్నా, అక్కడ హోదా, ధనం వచ్చే అవకాశమున్నా వారంతా దేశానికి కట్టుబడి చేసిన సేవలు, వారి ప్రతిభే దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. 1969 నుంచి ఇంతింతై వటుడింతై అన్నట్లు సాగిన భారతదేశ అంతరిక్ష పరిశోధన ప్రయాణం నేడు ప్రపంచంలోనే మేటిగా మారింది. భారత్ ను బలమైన శక్తిగా నిలపడంలో ఎందరో కనిపించని హీరోల కష్టం దాగుంది. వారి విజ్ఞానం ఉపయోగించుకొని నిరంతరం ముందుకు సాగుతున్న వారికి మాత్రమే విజిల్స్, చప్పట్లు దక్కాలని భావిస్తాను. ఓ హాలివుడ్ సినిమాకు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో భారతదేశం మార్స్ మిషన్ మంగళ్ యాన్ పూర్తి చేసింది. ప్రపంచంలో ఇంత తక్కువ ఖర్చుతో ప్రపంచంలో అంతరిక్ష పరిశోధనలు చేసిన దేశాలు లేవంటే మామూలు విషయం కాదు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం అతి తక్కువ ఖర్చుతో చేస్తున్న ప్రయోగాల వైపు దృష్టి సారించాయంటే మన ఇస్రో చేస్తున్న కృషి, పని తీరు అసమానం అని చెప్పాలి. ఇస్రోలో పని చేస్తున్న సఫాయి దగ్గర నుంచి ఛైర్మన్ వరకు అంతా ఈ గొప్ప ప్రయాణంలో భాగస్వాములే. 2014లో న్యూయార్క్ టైం పత్రికలో మన అంతరిక్ష పరిశోధన సంస్థ గురించి వ్యంగ్యంగా ఓ కార్టూన్ వచ్చింది. సరిగ్గా దశాబ్దం తర్వాత అదే న్యూయార్క్ టైం పత్రిక. నడుస్తున్న దేశం అయిన అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మన ఇస్రోతో కలిసి సంయుక్తంగా పనిచేయడానికి ఆసక్తి చూపిందంటే ఇస్రో ప్రయాణం ఎంత గొప్పగా, పట్టుదలతో సాగిందో అర్థం అవుతంది. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ ఎక్కడ రాజీ పడకుండా ప్రయాణం చేస్తుంది. ఇస్రో ప్రయోగాలకు తగిన విధంగా కేంద్రం ఎప్పటికప్పుడు బడ్జెట్ ను పెంచుతోంది. ప్రయోగాలకు అవసరం అయిన నిధులను అందజేస్తోంది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో ఇస్రోకు ఏటా రూ.5,615 కోట్లు మాత్రమే కేటాయిస్తే, అది ఎన్డీయే ప్రభుత్వం లో 2022-23 బడ్జెట్ లో రూ.13,700 కోట్లకు చేరింది. అంటే అంతరిక్ష ప్రయోగాలకు ఇస్తున్న ప్రాధాన్యం గుర్తించవచ్చు. చంద్రయాన్ %-%2 ప్రయోగం విఫలమైనపుడు నిరాశలో, బాధలో ఉన్న శాస్త్రవేత్తలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు స్వయంగా విచ్చేసి ధైర్యం చెప్పడం, గుండెలకు హత్తుకోవడం గొప్ప విషయం. ఆయన ఇచ్చిన ధైర్యంతోనే ఇస్రో శాస్త్రవేత్తలు ధైర్యంగా ముందడుగు వేసి చంద్రయాన్, 3 విజయవంతం చేశారు. అపజయం వచ్చినపుడు శాస్త్రవేత్తలను నిందించకుండా, వారికి బాసటగా నిలిచిన నరేంద్ర మోదీ ఓదార్పు నన్ను కూడా కదలించింది. గగన్ యాన్ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తుంది, ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గగన్ యాన్ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలను పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తుంది. శాస్త్రవేత్తల కృషి, వారి జ్ఞానం వినియోగించుకొని అద్భుతాలు చేయాలని భావిస్తోంది. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇప్పుడు స్పేస్ ఎకానమీ ని సృష్టించే స్థాయికి ఎదిగింది. విదేశాలకు చెందిన ఉపగ్రహాలను మనం కక్ష్యలో ప్రవేశపెట్టడం ద్వారా స్పేస్ ఎకానమీని మనం సాధిస్తున్నాం. మొత్తం గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 నుంచి 3 శాతం సాధించే స్థాయికి ఇస్రో చేరుకుంది. మన జాతీయ స్థూల జాతీయోత్పత్తిలోనే మంచి అంకెలను ఇస్రో ఇస్తోంది. ఇస్రో సక్సెస్ రేటు కూడా ప్రపంచదేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలతో పోల్చుకుంటే చాలా బాగుంది. ఇతర దేశాలు ఇస్రో సేవల కోసం అభ్యర్థిస్తున్నాయి. ఇది ఒక్క రోజులో వచ్చిన విజయం కాదు. ఎన్నో మేధస్సుల కలయిక, ఎందరో మేధావుల పరిశ్రమ. ఇస్రో కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు విజ్ఞాన ప్రదర్శనలు, పోటీలు నిర్వహించడం గొప్ప విషయం. భావి తరాల భవిష్యత్తు దృష్ట్యా పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయం. ఆ రోడ్డు అయిదు రోజుల్లో పూర్తవుతుంది. బుచ్చినాయుడు కండ్రిగ నుంచి షార్ కు వైపు వచ్చే 17 కిలోమీటర్ల రోడ్డు బాగాలేదని షార్ అధికారులు నా దృష్టికి తెచ్చారు. వెంటనే కలెక్టరుతో మాట్లాడి రోడ్డు పనులు మొదలుపెట్టాం.మరో 5 రోజుల్లో పనులు పూర్తి అవుతాయి. ఇలాంటి పనులను వెంటనే పూర్తి చేసే బాధ్యతను మేం తీసుకుంటాం. ఇస్రో కోసం దేశం నలువైపుల నుంచి వచ్చే శాస్త్రవేత్తలు పనిచేస్తారు. భాష, భావం, భావజాలం వేరైనా అందరి గుండె భారతదేశం అని కొట్టుకుంటుంది. అదే మనందరినీ కలిపి ఉంచుతుంది. ఇస్రోతో ఎంఓయూ కుదుర్చుకుంటాం ఆంధ్రప్రదేశ్ యువతలో అపరిమితమైన జిజ్ఞాస ఉంది. దీన్ని సరైన రీతిలో ముందుకు తీసుకెళ్లే దారి లేక యువత ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. ఇస్రోతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో విజ్ఞాన విషయాలను పంచుకునేందుకు, విలువైన సూచనలు యువతకు అందించే నిమిత్తం ఓ ఎంఓయూ చేసుకోవాలని భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం (షార్) డైరెక్టర్ ఎ.రాజరాజన్, షార్ కంట్రోలర్,ఎం.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్,శంభు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చంద్రయాన్,3 రాకెట్ ప్రయోగ నమూనా బహూకరణ జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని సత్కరించి అనంతరం షార్ డైరెక్టర్ రాజరాజన్ చేతుల మీదుగా చంద్రయాన్,3 రాకెట్ ప్రయోగ నమూనాను బహూకరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు.

# గురుకుల భవన నిర్మాణాలకు ఐదు వేల కోట్లు

**మంత్రులు, ఎమ్మెల్యేలు నెలకొక రోజు గురుకులాలను సందర్శించాలి**

**పెద్దాపూర్ గురుకుల పాఠశాలకు 50 లక్షలు**

**గురుకుల విద్యార్థులకు మంచాలు బెడ్స్ ఉండాలి**

**పెద్దాపూర్ లో విద్యార్థుల మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది**

**గురుకుల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి**



**కోరుట్ల ఆగస్టు 13(నిఘా న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలను ప్రక్షాళన చేసి ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రతగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన నిధులను సమకూర్చుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.నెలలో ఒక రోజున రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు శాసనసభ్యులు గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో భోజనం చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఆలోచనకు అనుగునంగా జిల్లా కలెక్టర్లు, డిఎంహెచ్వోలు సైతం నెలలో ఒక రోజున గురుకుల పాఠశాలలో బస చేయాలని సూచించారు.జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంగళవారం డిప్యూటీ సీఎం సందర్శించారు.గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల మృతి నలుగురు విద్యార్థుల అస్వస్థతకు సంబంధించిన కారణాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తీవ్ర దుక్క సాగరంలో ఉన్న తల్లిదండ్రుల ఆవేదనను చూసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. అదేవిధంగాహొప్రభుత్వ హాస్టల్లోనే పారామెడికల్ స్టాఫ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచడానికి త్వరలోనే అధికారులతో కమిటీ వేస్తామని ప్రకటించారు. గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి నేలపైన పడుకోవడానికి వీలులేదని ఖచ్చితంగా మంచం, బెడ్, బెడ్ షీట్ ను ప్రభుత్వ సమకూర్చుతుందని ఇందుకోసం ప్రతిపాదనలు పంపితే నిధులు విడుదల చేస్తామని గురుకులాల సెక్రటరీ రమణ కుమార్ ఆదేశించారు.

**విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండ**

మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకుహొప్రభుత్వం అండగా ఉంటుందని,బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా తో పాటు గురుకుల సొసైటీలో వారి విద్యా అర్హతకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్టు చెప్పారు.మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దాని ఆధారంగా విచారణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమములో రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభత్వ విప్లు ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్,నేరెళ్ల శారద, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్,స్థానిక ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## యమ్నంపేటలో కూల్చివేతలు



**ఘట్కేసర్ ఆగస్టు 13(నిఘా న్యూస్)**
ఘట్కేసర్ మండలం యమ్నంపేట సర్వేనెంబర్ 91 లోని ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని ఘట్కేసర్ తహశీల్దార్ డిఎస్ రజిని ఆదేశాలతో, ఆర్ఐ సాయిరాం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ సాయిరాం హెచ్చరించారు.

## పాతాళ గంగ వద్ద చిరుత సంచారం



**శ్రీశైలం ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
శ్రీశైలంలో మంగళవారం తెల్లవారుజామున చిరుత పులి పుర వీధుల్లో సంచరించింది. ఈ సందర్భంగా పాతాళగంగ మార్గంలోని దేవస్థానం ఏఈఓ మోహన్ ఇంటి వెనుక చిరుత సంచారం సీసీ రికార్డుల్లో నిక్షిప్తమైంది. ఇంటి ప్రహరీ గోడపై నడుచుకుంటూ వచ్చి కుక్కను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన చిరుత. చిరుత పులి సంచారంతో ఆందోళన చెందుతున్న స్థానికులు. అధికారులు చిరుత సంచారంపై తగు చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని భక్తులు స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కేజీహెచ్‌లో డాక్టర్ల ధర్నా




**విశాఖపట్నం ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
కలకత్తాలో డ్యూటీలో ఉన్న లేడీ డాక్టర్ పై దాడి చేసి అత్యాచారం చేసినందుకు నిరసనగా విశాఖ కేజీహెచ్ వద్ద జూనియర్ డాక్టర్లు మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దారుణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.దేశంలో డాక్టర్లకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు.

## అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్న అధికారులు



**ధర్మపురి ఆగస్టు 13(నిఘా న్యూస్)**
నియోజకవర్గంలోని ధర్మారం మండలం ఖమ్మర్ ఖాన్ పేట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు3ట్రాక్టర్ల ఇసుకను రెవెన్యూ, పోలీస్ సిబ్బంది గ్రామస్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ల ఇసుకను ప్రభుత్వ నిబంధనల క్రమము 14వ తేదీ బుధవారం మధ్యాహం 2గంటలకు కమ్మర్ ఖాన్ పేట గ్రామ పంచాయతిలో వేలం పాట వేయడం జరుగుతుంది. కావున ఆసక్తిగలవారు.ఈ వేలం పాటలో పాల్గొనాలని తహసిల్దార్ అంబటి రజిత తెలిపారు. ఆర్ఐ వరలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో విస్తృత తనిఖీలు




**వరంగల్ ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
వరంగల్ నగరంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిపి వరంగల్ ఆదేశాల మేరకు రైల్వే స్టేషన్ బస్టాండ్ ఏరియాలలో ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డాగ్స్ స్క్వాడ్, బి డి టీం తో తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంతేజార్ సిఐ మాట్లాడుతూ ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనబడిన, ఏవైనా బ్యాగులు కానీ వస్తువులు కానీ అనుమానాస్పదంగా రైల్వే స్టేషన్, బస్టాండ్ ఏరియాలో కనబడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

## మిరాకిల్ ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

**25 రోజుల చిన్నారి చేతి వేళ్ళకు బ్యాండేజ్**

**రక్త ప్రసరణ ఆగిపోవడంతో వేళ్ళు తొలగించాలని నిర్ణయం**



**మేడిపల్లి ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిరాకల్ హాస్పిటల్ కు తమ కవల పిల్లలను వైద్యం నిమిత్తము తీసుకువస్తే వారి నిర్లక్ష్యంతో 25 రోజుల చిన్నారి చేతి వేళ్లు తొలగించాలని వైద్యులు తెలపడంతో తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. మొండికుంట తండా, బొమ్మలరామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సుధాకర్ నాయక్, అనిత దంపతులు. 25 రోజుల క్రితం పీర్జాదిగూడ శ్రీజ హాస్పిటల్ లో డెలివరీ అయింది. ఆమెకు ఇద్దరు కవల పిల్లలు పుట్టారు.
వైద్యపరీక్షల నిమిత్తం మిరాకల్ హాస్పిటల్ కు తీసుకురావడం జరిగింది. గత 25 రోజులుగా ఇద్దరు పిల్లలకు ఐసీయూలో వైద్యం అందిస్తున్నారు. అందులో ఒక బేబీకి సెలైన్ ఎక్కించే క్రమంలో చేతి వేళ్లకు బ్యాండేజ్ కట్టడంతో రక్త ప్రసరణ లేక చేతి వేళ్లు చచ్చుపడిపోయాయి. వైద్య సిబ్బంది తమ తప్పును కప్పిపుచ్చి చేతి వేళ్లకు ఇన్ఫెక్షన్ అయిందని, చేతి వేళ్లు ఊడిపోతాయని బంధువులకు చెప్పడంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. ఇప్పటివరకు సుమారు రూ.10 లక్షలు చెల్లించామని, మిరాకిల్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

## నల్ల చెరువు కబ్జాలను పూర్తిగా తొలగిస్తాం

**ఉప్పల్ కార్పొరేటర్ తో కలిసి నల్ల చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**ఉప్పల్ ఆగస్టు 13(నిఘా న్యూస్)**
ఉప్పల్ నల్ల చెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించటుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్ ను కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్ లో ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పని చేస్తుందని ఈ సందర్భంగా రంగనాథ్ తెలిపారు. చెరువులను నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, మున్సిపల్ ఈ.ఈ.ఎల్ నాగేందర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను ప్రవేశ పెట్టాలి

**ఉద్యోగుల పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్**

**అల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ సమావేశం**




**నాంపల్లి ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ,నేషనల్ ఎగ్జిక్యూటివ్ కాన్ఫరెన్స్ మంగళవారం తెలంగాణ కేంద్ర సంఘ కార్యాలయంలో ఏఐఎస్జీఈఎఫ్ అధ్యక్షులు శ్సుభాష్ లంబాజీ ప్రధాన కార్యదర్శి ఏ. కుమ్రాన్ అధ్యక్షతన కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని ముఖ్య నాయకుల సమక్షంలో ఉద్యోగుల భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిగాయి. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించాడు. బకాయి పడ్డ నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రతిపాదించాలని, పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని ప్రతిపాదించారు. ఉద్యోగులకు హెల్త్ కార్డు వెంటనే మంజూరు చేయాలి. బకాయి బిల్లు వెంటనే విడుదల చేయాలని, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, లైబ్రరీ మరియు వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీతభత్యాలు అమలు చేయాలని ప్రతిపాదించారు. భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు.

## రాష్ట్రంలో క్రైం రేటు తగ్గింది

**సన్ డైరెక్ట్ పోలీసుల తీరు అభినందనీయం**

**రాష్ట్ర డిజిపి జితేందర్**





**సంగారెడ్డి ఆగస్టు 14(నిఘా న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంరక్షణ కోసం అనేక పోలీసు సంస్కరణలు చేపట్టింది, ప్రజలు సురక్షణ ప్రశాంత వాతవరణంలో జీవించడమే లక్ష్యం పోలీసుల సేవలు ఉన్నాయని రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర డిజిపి జిల్లా పోలీసు కార్యాలయం సందర్శించారు. ఈ సంధర్భంగా కార్యాలయంలో పోలిస్ గౌరవవందనం స్వీకరించి ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం శ్వచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటరు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంత మంది కావాలని పోలీసులను నిందిస్తున్నారు.హైదరాబాద్ లో క్రైమ్ రేట్ పెరగ కున్న పెరిగిందని ప్రచారం చేస్తురన్నారు. గతేడాది హైదరాబాద్ లో 48 హత్యలు జరిగితే ఈ ఏడాది కూడా 48 హత్యలే జరిగాయన్నారు. పోలీస్ సేవలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుందాని తెలిపారు. ప్రాపర్టీ క్రైమ్ రికవరీ, కేసులు రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గాయన్నారు.జిల్లాలో లా అండ్ ఆర్డర్ చాలా బాగుందన్నారు. 100 డయల్ పై చర్చించి తగు సూచలు సూచించారు.లాస్ట్ వన్ మంత్ లో లా అండ్ ఆర్డర్ చాలా ఇంప్రూవ్ వచ్చిందని తెలిపారు.ఇంకా ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు.అనం తరం సదాశివపేట పోలిస్ స్టెషన్ చైల్డ్ కేర్ కార్యాలయం ప్రారంభించారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్, అదనపు ఎస్పీ సంజీవ రావ్,డి ఎస్పి సత్తయ్య, సి ఐ మశేష్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ పిర్జాదిగూడ చెరువులను కాపాడండి

**హైడ్రా కమీషనర్ రంగనాథ్‌కు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నేతలు**



**బోడుప్పల్ ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
ఉప్పల్, మేడ్చల్ నియోజక వర్గాల పరిధిలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీష నర్ రంగనాథ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం హైడ్రా కమిషనర్ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను, నాలాలను, చెరువులను పర్యవేక్షించడం జరిగిందన్నారు. నల్లచెరువు పీర్జాదిగూడ, ఉప్పల్, బోడుప్పల్ కు సంబంధమై ఉన్నటువంటి 83 ఎకరాల చెరువు అన్నారు. ఈ చెరువు చుట్టూ కబ్జాలకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని, కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ను కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

**పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఘటన**



**పాలకుర్తి ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మైనర్ బాలికను వేధించిన క్యాటరింగ్ బాయ్ ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది, వివరాల్లోకి వెళితే చేన్నరావుపేట మండలం, జల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని అదే హాస్టల్ క్యాటరింగ్ చేస్తున్న అబ్బాయి లైంగికంగా వేదించడంతో హాస్టల్ నుండి గత నెల సెలవులపై ఇంటికి వెళ్ళింది, హాస్టల్ ప్రారంభం కావడంతో విద్యార్థిని ఇంటి వద్దనే ఉంటుండడంతో తల్లిదండ్రులు బాలిక ను మందలించారు, బాలిక తల్లిదండ్రులకు అసలు విషయాన్ని చెప్పింది. పాఠశాలలో క్యాటరింగ్ వర్కర్ తనను లైంగికంగా వేధిస్తున్నట్టు బాలిక తల్లిదండ్రులకు వెల్లడించింది వెంటనే పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పాలకుర్తి పోలీసులు అదేవిధంగా మంగళవారం సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో జిల్లా అధికారులు డి ఆర్ డి ఓ ఎన్ వసంత, డి డబ్ల్యు ఓ జయంతి,జి సి డి వో, గౌసియా బేగం, విద్యార్థినిలతో విచారణ జరిపారు.

## అలీ తలాబ్ సుందరీకరణ పనులు ప్రారంభించాలి

**చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలి**

**మురుగునీరు చెరువులోకి చేరకుండా చర్యలు తీసుకోవాలి**



**శేరిలింగంపల్లి ఆగస్టు 13 (నిఘా న్యూస్)**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గల అలీ తలాబ్ ను మంగళవారం ఎంసీపీఐ పార్టీ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్ తో కలిసి పార్టీ నాయకులు కార్యకర్తలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ నాయకులు పల్లె మురళి మాట్లాడుతూ చెరువు చుట్టూ డ్రైనేజ్ వెళ్లడానికి పైపులు వేసినప్పటికీ అసంపూర్ణంగా మధ్యలో పని ఆపేయడం వలన మురుగునీరు చెరువులోకి వెళ్తున్నాయని, చెరువు మొత్తం గుర్రపు డెక్కతో నిండి పోవడం వలన విపరీతమైన దోమలతో స్థానిక బస్తీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అసంపూర్ణంగా వదిలేసిన పనులను వెనువెంటనే ప్రారంభించి మురుగునీరు చెరువులోకి రాకుండా బయటికి పంపే విధంగా చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు ఇక్రన్ షేక్ మాట్లాడుతూ మురుగు నీరు చెరువులో చేరడం వలన దోమలు పెరిగిపోయి స్థానిక బస్తీ వాసులు అస్వస్థకు ఆసుపత్రుల పాలవుతున్నారని వాపోయారు.ఈ సమస్యను పరిష్కరించడానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ మహిళా నాయకులు అంగడి పుష్ప విమల వెంకటేష్
స్థానికులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com